Vol. I
No. II

16th March, 1978
(Thursday)
25 Phalgun 1899 S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

### CONTENTS

| | PAGES |
|---|---|
| Oath or Affirmation | .. 29 |
| Election of Speaker | .. 29 |

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT [illegible]
AT THE GOVERNMENT CENTRAL [illegible]

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

Second Day of the First Session of the
Andhra Pradesh Legislative Assembly.

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 16th March, 1978

The House met at Half-Past Ten of the Clock

(Smt. Sumitra Devi, Speaker pro tem in the Chair)

## OATH OR AFFIRMATION

తాత్కాలిక సభాపతి :—నిన్నటి దినము కొందరు గౌరవసభ్యులు ప్రమాణ స్వీకారము చేయలేదు. వారు ఈ దినము ప్రమాణ స్వీకారము చేయవలసిందిగా కోరుచున్నాను.

## MEMBERS SWORN

| Name of the Member | Name of the Constituency |
|---|---|
| Smt. D. Indira | Tenali |
| Sri Hassainu, P. | Palair |
| Sri Prabhakar Rao, K. | Bapatla |
| Sri Suryanarayana, B. | Tallarevu |
| Sri Vemanna, R. | Uravakonda |

## ELECTION OF SPEAKER

తాత్కాలిక సభాపతి:—ఆంధ్రప్రదేశ్ విధానం సభ కార్యవిధాన కార్యక్రమ నిర్వహణ నియమావళి లోని 7వ నియమమును అనుసరించి సభాపతి పదవికి యథావిధిగా నామినేషన్ చేయబడిన సభ్యుల పేర్లను ప్రతిపాదకుల పేర్లను సభకు నివేదించవలసి యున్నది.

---

* An asterisk before the name indicates confirmation by the Member.

| క్రమ సంఖ్య | అభ్యర్థి పేరు | ప్రతిపాదకుని పేరు |
|---|---|---|
| 1. | శ్రీ దివి కొండయ్య చౌదరి | శ్రీ మర్రి చెన్నారెడ్డి |
| 2. | శ్రీ దివి కొండయ్య చౌదరి | శ్రీ జె. వెంగళరావు |
| 3. | శ్రీ దివి కొండయ్య చౌదరి | శ్రీ గౌతు లచ్చన్న |

యథావిధిగా నామ నిర్దేశము చేయబడిన అభ్యర్థి దివి కొండయ్య చౌదరి ఒక్కరే అయినందున సభాపతి పదవికి శ్రీ దివి కొండయ్య చౌదరి యథావిధిగా ఎన్నుకోబడినట్లు ప్రకటించు చున్నాను. కార్యక్రమమును నిర్వహించడములో హృదయపూర్వకముగా సహకరించినందుకు మీకు నా కృతజ్ఞతలను తెలుపుతూ యిక మీద మీరు జరిపే చర్చలు జయప్రదము కావలెనని కోరుతున్నాను. శ్రీ దివి కొండయ్య చౌదరిగారిని హృదయపూర్వకముగా అభినందించుచూ సభాపతి స్థానమును అలంకరించవలసిందిగా వారిని కోరుతున్నాను. శ్రీ దివి కొండయ్య చౌదరిగారిని సభాపతి స్థానమునకు తీసుకురావలసిందిగా ముఖ్యమంత్రి గారిని యితర పార్టీ నాయకులను కోరుచున్నాను.

(Dr. M. Channa Reddy, Sri G. Latchanna and Sri B. Sreerama Murthy led the newly elected Speaker Sri D. Kondaiah Chowdary to the Chair)

(Sri D. Kondaiah Chowdary occupied the Chair)

శ్రీ డా॥ ఎమ్. చెన్నారెడ్డి:—అధ్యక్షా, ఆరవ శాసనసభ నిన్న ప్రారంభం చేసినప్పటి నుంచి సభాధ్యక్షుని ఎన్నిక కార్యక్రమము జరుపుకొన్నాము. తాత్కాలిక అధ్యక్షురాలుగా శ్రీమతి సుమిత్రాదేవి చాల సుందాతనముగా కార్యక్రమం నిర్వహించినందుకు వారికి సభాపక్షాన హృదయపూర్వకమయిన కృతజ్ఞతలు తెలుపు చున్నాను. ప్రజాస్వామికములో అసెంబ్లీలో అధ్యక్షులకు ఉండే స్థానము గురించి వేరుగా చెప్పవలసిన అవసరము లేదు. అసెంబ్లిలో ఉండే సభ్యులందరు ఏ పార్టీకి చెందిన వారైనా అందరి హక్కులు రక్షణ చేసి అందరికి మార్గదర్శికముగా ఉంటూ ప్రజాస్వామిక సిద్ధాంతాలపైన బైట ప్రజలకు ఉండే విశ్వాసాన్ని యినుమడింప చేసే మహత్తర బాధ్యత వహించగలిగిన సమర్థులు మీరు. ఈ నాడు మీ ఎన్నిక ఏకగ్రీవం కావడం మా అందరికి ఎంతో సంతోషంగా గర్వకారణంగా వున్నది.

10-40 a.m. ఈ సాంప్రదాయాన్ని చాలా చక్కగా రూపొందించడానికి తోడ్పడిన ప్రతిపక్ష నాయక మిత్రులు శ్రీ లచ్చన్నగారు, శ్రీ వెంగళరావుగారు. ఎన్నిక జరిగిన తరువాత లాంఛన ప్రాయంగా మిమ్ములను వేదిక పైకి తీసుకురావడమే కాకుండా నేను కోరినప్పుడు మీ నామినేషను ఫారంను వారు కూడా ప్రతిపాదించి ఒక విధంగా ప్రజాస్వామిక సిద్ధాంతంలో మంచి విశ్వాసం కలిగే అవకాశం, ముఖ్యమైన అనుభవం సంపాదించుకునే అవకాశం కలుగచేసినందుకు వారికి హృదయ పూర్వకంగా కృతజ్ఞత సమర్పించుకుంటున్నాను. ప్రతిపక్షానికి అధికారంలో ఉన్న పార్టీకి శాసనసభలోను వెలుపల కూడా ఎన్ని రకాలుగా కలిసి పనిచేసేందుకు

అవకాశం ఉండగలుగుతుందో దానిని పరిపూర్తిగా చేయడానికి ప్రయత్నం చేసి ముందుకు పోవాలనుకునే సందర్భంలో మీరు అధ్యక్ష పదవికి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం మరింత సంతోషకరంగా భావిస్తున్నాను. మిమ్ములను గురించి చాలా మందికి తెలుసు. శాసన సభలోను లెజిస్లేటివ్ కౌన్సిలులోను తమకు 18 సంవత్సరాల అనుభవం ఉంది. మీరు ఎక్కువగా ప్రాక్టీసు చేయకున్నప్పటికి న్యాయ శాస్త్రంలో ప్రవీణులై కొంతకాలం ప్రాక్టీసు చేసి రాజకీయాలలో అనేక ఉద్యమాలలో పాల్గొని మన రాష్ట్రంలోని పెద్ద నాయకులతో కలిసి పనిచేసి అనుభవం సంపాదించిన పెద్దలు. ఆ రోజులలో నెల్లూరు జిల్లాలో ఉంటూ ఈ రోజున జిల్లా విభజన తరువాత ప్రకాశం జిల్లాలో ఉంటున్న కందుకూరు నియోజక వర్గంనుంచి మీరు ఎన్నుకోబడ్డారు. తమ యెడల ప్రజలు ఏ విధంగా విశ్వాసం చూపించారో అందరికి తెలుసు. మీకు ఉండే అనుభవం, సహృదయతో కూడిన భావాలు, సౌమ్యమైన ఆలోచనలు, అందరిని కలుపుకుపోవాలనే పెద్దతనం ఇవన్నీ అధ్యక్ష పదవికి రంగులు తెచ్చి ఈ శాసన సభ ద్వారా ప్రజలకు చేయాలనుకునే సేవకు మరింతబలం కలుగుకుందని నాకు మరింతగా విశ్వాసం కలుగుతున్నది. ఈ సారి ఎన్నికలలో ప్రత్యేకించి బలహీన వర్గాల వారు ఏ ధోరణిలో ఉత్సాహంతో ముందుకు వచ్చి తమ ఆకాంక్షలను ప్రదర్శించారో మనకు తెలుసు. ఆ దృష్ట్యా మన శాసన సభ్యులందరిపైన ఘనతరమైన బాధ్యత ఉంది. మేమందరం తమ అధ్యక్షత క్రింద ఛత్రఛాయ క్రింద ఎటువంటి చిక్కులు లేకుండా తగాదాలు లేకుండా వ్యవహారం చేసుకోగలుగతామనే ధైర్యానికి నేడు పునాది పడిందని సంతోషంగా ఉంది. ఈ సందర్భంలో తమకు హృదయపూర్వకమైన అభినందనలు తెలుపుతూ మా పార్టి పక్షాన మొత్తం శాసనసభ పక్షాన తమకు సహకారాన్ని అందచేస్తూ ఉత్కృష్టమైన అధ్యక్ష స్థానంలో ఉన్న మిమ్ములను పెద్దమనిషిగా భావించి గౌరవాన్ని చూపించి మార్గదర్శకులుగా భావిస్తామని తమ కనుసైగల్లో పనిచేసి ప్రజాస్వామిక సాంప్రదాయాన్ని నిలబెడతామని మనవిచేస్తూ మిమ్ములను అభినందిస్తున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న (సోంపేట) :—అధ్యక్షా, ఆరవ ఆంధ్రప్రదేశ్ శాసనసభా సమావేశాలకు తమరు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడినందుకు ప్రప్రథమంగా జనతా పార్టి తరపున కృతజ్ఞతా వందనాలు అందచేస్తున్నాను. మీతో ఈ రాజకీయ రంగంలో 25 సంవత్సరాల పరిచయం నాకు ఉంది. అది నేను వేరుగా మనవి చేయవలసిన పని లేదు. న్యాయవాదిగా మీరు పట్టభద్రులైనప్పటికి విద్యార్థి దశనుండి రాజకీయ రంగంలో ప్రవేశించి సామాన్యమైన రైతు, కూలీ ప్రజలలో పనిచేసిన కార్యకర్తగా మీరు ఉంటూ నెల్లూరు జిల్లాకే కాక ఆంధ్రదేశం మొత్తానికి పరిచయమైన వ్యక్తులు. తమ ఏకగ్రీవ ఎన్నిక గురించి సభా నాయకులు ముఖ్య మంత్రి చెన్నారెడ్డిగారు ఏ ప్రజాస్వామిక సాంప్రదాయం గురించి, ఏ విధంగా ప్రతిపక్షాలు అధికార పక్ష అభ్యర్థి అనే భావం లేకుండా ఎటువంటి భావం ప్రదర్శించారో, అదేవిధంగా తమరుకూడా అధ్యక్ష స్థానంలో పార్టీలకు అతీతంగా పార్టి రహితంగా శాసనసభ గౌరవాన్ని శాసనసభ్యుల హక్కులను కాపాడతారని ఆశిస్తున్నాను. శాసన సభ్యులలో చాలామంది యువకులు, బలహీనవర్గాలనుండి

వచ్చినవారు ఉన్నారు. వారికి తగిన ప్రోత్సాహం ఇచ్చి శాసనసభా సాంప్రదాయాలకు రూల్సుకు వారిచ్చినవి ఏవైనా అనుకూలంగా లేకపోయినప్పటికి రూల్సుకు అనుకూలంగా అయ్యేట్లు తగిన సవరణలు చేయించి సలహాలు ఇచ్చి వారిని ప్రోత్సహించే పద్ధతి మీరు తప్పకుండా అనుసరిస్తారని రూల్సుకు అనుకూలంగా లేదు కనుక చెల్లదనే పద్ధతి కాకుండా రూల్సుకు అనుకూలంగా సవరణలు వ్రాయించేట్లు సెక్రటేరియటుకు తమరు ప్రత్యేకంగా సూచనచేయవలసి ఉంది. ఎవరు అధికారంలో ఉంటే ఆ పద్ధతి అవలంబించడం సెక్రటేరియటుకు అలవాటైపోయి ఉంది. ఎవరైనా సభ్యులు ఏదైనా ప్రతిపాదన గాని తీర్మానం గాని ప్రశ్న కాని పంపినప్పుడు రూల్సుకు అనుసరించి ఏదైనా టెక్నికల్ కారణాలు ఉన్న తమ దృష్టికి రాకుండా త్రిప్పివేసే పద్ధతి లేకుండా రూల్సుకు అనుకూలంగా సవరణ చేయించి సభ్యులకు ప్రోత్సాహం కలిగించే సాంప్రదాయాన్ని మీరు తప్పకుండా అమలు చేస్తారని ఆశిస్తున్నాను. తమ అధ్యక్షత క్రింద శాసనసభ ప్రజాస్వామ్యాన్ని రక్షించడంలోనూ చర్చలలో [illegible] ప్రజాస్వామిక దేశాలు హర్షించేటట్లు చేయగలరని విశ్వసిస్తున్నాను. ఈ సాంప్రదాయాలు, గౌరవం తమ హయాంలో పదిరెట్లు పెంపొందగలవని ఆశిస్తూ మరొకసారి నా తరపున జనతా పార్టీ తరపున మీరు ఏకగ్రీవంగా ఎన్నిక ఐనందుకు అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి (పరవాడ):-- అధ్యక్షా, మీరు ఏకగ్రీవంగా ఎన్నిక ఐనందుకు హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. మా పార్టీ తరపున మనః పూర్వకమైన శుభాకాంక్షలు అందజేస్తున్నాను. అన్ని పార్టీలవారు కలిసి ఏకగ్రీవంగా అధ్యక్షుని ఎన్నుకోవడం రాష్ట్రంలోనే కాదు, దేశం మొత్తం మీద సత్ సాంప్రదాయం నెలకొల్పడానికి తోడ్పడుతుందని మనః పూర్వకముగా నమ్ముతున్నాను. 20 సంవత్సరాలుగా మనకు పరిచయము ఉన్న సంగతి తమకు తెలుసు. కాదంటే ఇంకా ఎక్కువ. తమరు అనుభవజ్ఞులు, పెద్దలు, శాసన సభలో ఎన్నో సంవత్సరాలు పని చేసిన పెద్దలు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో రెండు దశాబ్దాలు పరిచయము ఉన్న తమ అధ్యక్షత క్రింద ఈ సభా కార్యక్రమాలు నిర్విఘ్నముగా సాగుతాయి అనుకోడములో అనుమానము లేదు. తమరు ప్రతిపక్షములో ఉండి పని చేసిన రోజులు నేను మరచిపోలేదు. ప్రతిపక్షము వారి హక్కులు కాపాడడములోను సభ్యుల హక్కులు కాపాడడములోను శాసన సభ గౌరవము కాపాడడములోను మీరు ఏ రకముగాను వెనుదీయరని నమ్ముతున్నాను. శాసన సభకు ప్రత్యేకించి ఒక స్థానము ఉంది. భారత దేశము మొత్తము మీద ఆంధ్రప్రదేశ్ శాసన సభ గౌరవ స్థానం సంపాదించుకున్నది. ఒక పార్లమెంటరీ సాంప్రదాయాలు నెలకొల్పి కీర్తి ప్రతిష్ఠలు ఈ శాసనసభ గడించుకున్నది. మీరుండిన కుర్చీని ఇదివరకు అధిష్ఠించిన పెద్దలు, మహానుభావులు సత్ సాంప్రదాయాన్ని నెలకొల్పినారు. పూజ్యులు పెద్దలు అయ్యదేవర కాళేశ్వర రావు గారైతేనేమి, బి. వి. సుబ్బారెడ్డి గారైతేనేమి ఈ వైపున ఇప్పుడు సభ్యులుగా కూర్చున్న పిడతల రంగారెడ్డి గారైతేనేమి గతకుమునుపున్న దశరథరామి రెడ్డి గారైతేనేమి ఈ కుర్చీ గౌరవ ప్రతిష్ఠలను శాసన సభ గౌరవాన్ని పెంపొందించిన

విషయం మనకు తెలుసు. అటువంటి సాంప్రదాయాలు నెలకొల్పుతూ వాటిని మరింత సుసంపన్నం చేయవలసిందిగా యీ సందర్భంలో తమకు మనవిచేస్తున్నాను.

శాసనసభ్యులుగా అందులోనూ ప్రతిపక్ష సభ్యులుగా మా కర్తవ్యాన్ని నిర్వర్తించడములో మేము ఏరకముగాను వెనుకాడబోము. సహకారము అవ 10-50 a.m.
సరమైన మేరకు అందిస్తూ విమర్శ చేయవలసిన చోట విమర్శ చేస్తూ మా బాధ్యతను నెరవేర్చడములో మేము కృతకృత్యులు కావలసివుంది. తమ రక్షణ కూడా కావాలని మనవి చేస్తున్నాను. కేవలము సంఖ్యాబలమే కాదు, ideas are not counted but they are weighed. తమకున్న అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని దీనిని కాపాడతారని ఆశిస్తున్నాను. ప్రతిపక్షములో వున్న సభ్యులకు ప్రత్యేకించి కొంత వెసులుబాటు యివ్వవలసిన అవసరం వుంటుంది. ప్రజాస్వామ్యములో ప్రతిపక్షము యొక్క అవసరం, అగత్యం గుర్తించబడింది కాబట్టి ప్రతిపక్షాలకు తగిన వెసులుబాటు యిస్తారని, తగిన రక్షణ కల్పిస్తారని ఆశిస్తున్నాను. హుందాతనముతో ఈ శాసనసభా కార్యక్రమాలు నడుస్తాయని ప్రజల కోర్కెలను సాధించడానికి ప్రతిపక్షములవారికి కూడా తగిన అవకాశము కలుగచేస్తారని నమ్ముతూ మా పార్టీ తరపున తమకు సంపూర్ణ సహాయ సహకారాలు అందచేస్తామని మనవి చేస్తూ, తమ పదవీ అత్యంత జయప్రదము కావాలని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) :— అధ్యక్షా, మీరు శాసనసభ అధ్యక్షులుగా ఎన్నుకోబడినందుకు మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ తరపున అభివందనలు తెలియ చేస్తున్నాను. తమరు ప్రతిపక్షములో వుంటిరి. 20 సం. లకు పైగా రాజకీయాలలో వుండి చక్కని అనుభవాన్ని కలిగివున్నారు. ప్రతిపక్ష సభ్యులకు యివ్వవలసిన సౌకర్యాలను గూర్చి ప్రత్యేకముగా చెప్పవలసిన అవసరములేదు. ప్రతిపక్షాలకు యివ్వవలసిన విలువ యివ్వవలసివుంటుంది. భారత దేశములో నేడు వున్న ప్రత్యేక పరిస్థితులలో మనము అనేక విషయాలను సాధించుకోవలసివుంది. ఎన్ని రాజకీయ భేదాభిప్రాయాలున్నా మన రాష్ట్రానికి సంబంధించిన విషయాలలో ఉన్న పరిమితులలో ఏమేరకు సాధ్యమైతే ఆ మేరకు చేయడానికి ఇప్పుడు యిక్కడ ఏర్పడిన ప్రభుత్వము పైన, శాసన సభ్యులపైన ప్రత్యేకమైన బాధ్యత వుంది. యీ సందర్భములో ప్రతిపక్షములో వున్న సభ్యులపైన కూడా వుంది. ప్రభుత్వ పక్ష సభ్యుల సంఖ్య 175 కావచ్చు, 200 కావచ్చు. ఏమైనా శాసన సభా వేదికపైనే అందరికి అవకాశము యిప్పుడున్న విధానములో సాధ్యమయ్యేదని కాదు. శాసన సభ 3 సెషన్స్ సమావేశమైనప్పటికీ 90 రోజులకు మించి కూర్చొనలేదు. 90రోజులలో సభలో వున్న 294 మంది సభ్యులకు అనేక సమస్యలపైన తగిన అవకాశాలు యిచ్చి, వారి వారి అభిప్రాయాలను తీసుకుని ప్రభుత్వమును నడపడమనేది యిప్పుడున్న విధానములో సాధ్యముకాదు. సభాధ్యక్షులైన మీరు, సభానాయకులైన ముఖ్యమంత్రిగారు అప్పుడప్పుడు ఈ శాసనసభను సమావేశపర్చడము, ఏదో కొన్ని ఉపన్యాసాలు చేసుకొని పోవడము కాకుండా మరింత ఎక్కువగా ప్రజాసమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకొనే ఒక కొత్త విధానమును రూపొందించడానికి మీరు ముందడుగు

వేయాలి. అలాంటి అవకాశమును శాసనసభ్యులందరికి కల్గించాలంటే కన్సల్టేటివ్ కమిటీలు అనే పద్ధతిలో కాకుండా వివిధ పక్షాలకు సంబంధించిన వారితో అనేక కమిటీలు ఏర్పాటు చేసి ఎక్కువగా కలుసుకొనే అవకాశమును కలుగచేస్తే ప్రతి సభ్యుడు వారి వారి సూచనలను యివ్వడానికి అవకాశము వుంటుంది. తమరు ఈ విషయములో ప్రభుత్వముతో చర్చించి తగిన మార్పును శాసనసభ పని విధానములో తీసుకురావాలని కోరుతున్నాను. ఈ సందర్భములో మీరు చేసే కృషిలో మా పార్టి తరఫున పూర్తి సహకారమును అందచేస్తామని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

*శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :—అధ్యక్షా, 6వ శాసనసభా అధ్యక్షులుగా తమరు ఈనాడు ఏకగ్రీవముగా ఎన్నుకోబడినందుకు మా కమ్యూనిస్టు పార్టి తరఫున మీకు శుభాకాంక్షలు అందచేస్తున్నాను. నాకు మీతో దాదాపు 20 సంవత్సరాలుగా పరిచయము వుంది. ప్రతిపక్షములో వుండే అవకాశము మీకు కలిగినది. లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో కూడ మీరు సభ్యులుగా వున్నారు. అన్ని విధాలుగాను తమకు వున్న అనుభవము దృష్ట్యా ఈ 6వ శాసనసభా కార్యక్రమాలను దిగ్విజయముగా నిర్వహించగలరనే నమ్ముతున్నాను. మీరు చేసే కృషిలో, కార్యక్రమాలలో మా పార్టి సహకారము పూర్తిగా వుంటుందని మనవి చేస్తున్నాను. ఈనాడు మనదేశము ప్రజాస్వామ్యము విషయములో చాల గడ్డు, క్లిష్ట సమస్యలను ఎదుర్కొంటున్నది. ప్రజాస్వామ్య సాంప్రదాయాలు ప్రశ్నించబడుతున్నాయి. ప్రజాస్వామ్యానికి ప్రమాదము పెరుగుతున్నట్లు అర్థమవుతున్నది. ప్రజాస్వామ్యాన్ని మన దేశ పునర్నిర్మాణానికి మార్గముగా, సాధనముగా ఉపయోగించుకొనగలుగుతామనే విశ్వాసము కలవారు ఎంతో శ్రద్ధాసక్తులతో ప్రజాస్వామ్య సిద్ధాంతాన్ని నెలకొల్పడము తప్ప ఇంకొక పరిష్కార మార్గము లేదు. శాసనసభలోకి తీసుకువచ్చే ప్రతి సమస్యను పరిష్కరించడములో తమ మార్గదర్శకత్వము, సహాయము అవసరమవుతాయి. ఆ మార్గదర్శకత్వ వెలుతుర్లో ప్రజాస్వామ్య సాంప్రదాయాలు ఇంకా అభివృద్ధి కావలసి వుంటుంది. మన శాసనసభా కార్యక్రమ నిర్వహణలో ఉన్నతమైన సాంప్రదాయాలను నెలకొల్పుతారని, ఇదివరకు నెలకొల్పబడిన సాంప్రదాయాలను ఇంకా ముందుకు తీసుకువెడతారని విశ్వసిస్తూ మీరు నిర్వహించే ప్రతి కార్యక్రమములోనూ మా పార్టి తరఫున సహాకారము అందచేస్తామని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

شری سلطان صلاح الدین اویسی (چارمینار) :— جناب اسپیکر صاحب - میں اپنی پارٹی اتحادالمسلمین کی طرف سے آپ کو دلی مبارکباد پیش کرتا ہوں - مجھے توقع ہیکہ آپکے ذریعہ اقلیتوں کے مسائل کو اس ایوان میں پیش کرنے کا پورا پورا موقع ملیگا - مسلمانوں کے مسائل ہندوستان کی آزادی کے بعد تیس برس سے الجھے ہوئے ہیں - جمہوریت کے ذریعہ انکو حل کرنے کی جد و جہد کی جارہی ہے - اگر ایسا نہ ہوگا تو ظاہر ہے کہ اس کیلئے دوسرے طریقہ بھی ہوتے ہیں - مجھے آپکے ذات سے یقین ہیکہ آپ یہاں پر خصوصاً مسلم مسائل کے تعلق سے پورے پورے مواقع فراہم کرینگے - کیونکہ یہ طبقہ بچھڑا ہوا ہے اور

ان مظلومین کی طویل داستان ہے اسکو حل کرنے میں آپکے توسط سے مدد ملے ۔
میں اپنی پارٹی اتحادالمسلمین کی طرف سے پھر ایک بار مبارکباد پیش کرتا ہوں ۔

శ్రీ పి. వెంకటరావు (నూజివీడు) :—అధ్యక్షా, ఈ రోజు అన్ని రాజకీయ 11-00 a. m.
పక్షాలు కలసి పోటీ లేకుండా మిమ్ములను సభాధ్యక్షులుగా ఎన్నుకొన్నందుకు అన్ని రాజకీయ పక్షాలకు నా ధన్యవాదాలు తెలుపుతున్నాను. మీరు అనేక సంవత్సరాల అనుభవం గురించి, రైతుబిడ్డగా వుంటూ ఈ రోజు వున్నత పదవిని అలంకరించినందుకు మిమ్ములను వ్యక్తిగతంగా కూడా అభినందిస్తున్నాను. ముఖ్యంగా ఈనాడు ప్రజాస్వామ్యం అనేక ఇబ్బందులలో వుంది. ఈనాడు ప్రజాస్వామ్యానికి మంచి దారి చూపుతూ చక్కని మార్గం వేయవలసిన బాధ్యత శాసనసభలమీద వున్నది, ఈ సభలను ఆ విధమైన పంథాలో నడపవలసిన గురుతర బాధ్యత సభాధ్యక్షుల మీద వున్నది. సహజంగా శాసనసభలలో ప్రతిపక్షంలో కాని, ప్రభుత్వపక్షంలో కాని నోరు గలవారిదే రాజ్యంగా చెలామణి అవుతున్నది, ముఖ్యంగా ఈనాడు ఇక్కడకు ప్రతిపక్షం నుండి కాని, ప్రభుత్వ పక్షం నుండి కాని అనేకమంది యువకులు ఎన్నిక కావడం జరిగింది, వారి భావాలను, వారి ప్రజల భావాలను ఇక్కడ వినటానికి వారికి మీరు ఎక్కువ సమయం కేటాయించవలసిందని కోరుతున్నాను. అలాగే ప్రజాస్వామ్య సూత్రాలను కాపాడటానికి అనేకమంది పెద్దలు కూడా గెలిచారు. మన భారతదేశంలో యీనాడు తీవ్ర రాజకీయ సంచలనం వున్నప్పటికీ ఇక్కడ అటువంటిది లేకుండా ప్రశాంత వాతావరణంలో, క్రొత్త పంథాలో యీ శాసనసభను నడిపించటానికి తమరు కృషి చేస్తారని ఆశిస్తూ తమను మరొకసారి అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Sri Ch. Parasurama Naidu (Parvathipuram) :—Mr. Speaker Sir. I express my wholehearted unbounded joy at your election as the Speaker. You are elected as Speaker at a comparatively young age. Those who had occupied that office prior to you were much older. They brought mellowness of age. Their homour used to ease the situation. It used to be passionate sometimes. It was explosive sometimes. So far as we, the men of emotion are concerned, are likely to lead to conflict, to lead to retorts, to lead to very many situations which may not otherwise be quite welcome. There lies your part. There you have to come to our rescue and I am sure that with your experience in the Opposition, with your long experience as a Legislator, you will certainly equip youself very well and I bless you. You will equip yourself very well, because, there is longer political life for you than all the others who had occupied that Chair. There is also the other aspect of the things. The Question Hour is the very important part of the legislative work and the Question Hour is where we are likely to come into conflict with the authorities, and Ministers. You have experience of it. Unfortunately sometimes, the Ministers will not be willing to give the whole information. They will be inclined to defend the officer who should not be defended. Then we will certainly be put to serious strain in asking supplementaries. It is for

you to accommodate us by way of allowing sufficient supplementaries so as to place before the House the whole information. We are all representatives of the public and the public wants all this information if the Minister don't give us adequate information, it is for you to come to our rescue to see that the information is wholly put up. Unless they give the whole information you can't allow any helplesness to frustrate the situation. I am aware that some of us have to meet very tough Ministers. I know Dr. Channa Reddy. He himself is a very tough fighter and we have experience .....

Dr. M. Chenna Reddy :—I am not.

Sri Ch. Parasurama Naidu :—I am very happy that sort of good has come and we will reciprocate and we will certainly co-operate.

Dr. M. Channa Reddy :—At any rate don't lead me toughly.

Sri Ch. Parasurama Naidu.—Sir. this is not a time for a speech, but as my leader Mr. Latchanna had put it (he is also a tough man) there are very many young men here. The rules were framed during emergency again. They were altered so as curtail debates ,in view of the spirit of the emergency that was then prevailing. These rules will have to be altered. I request the Hon. Chair to co-operate and see that these rules are altered to the previous state of full democracy. You are the Chairman of this House and this has to be inspired by a spirit of democracy and not by the spirit of emergency which has crippled our
11-00 a.m. democratic spirit. With these few words I take my seat.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి (వెంకటగిరి) :— అధ్యక్షా, తమరు సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు తమను అభినందించుచున్నాను. మీరు న్యాయశాస్త్రకోవిదులు, పరిపాలనా దక్షులు, వాక్పటిమ, చాతుర్యం గల వ్యక్తులు. ఒకనాడు మీతో సహసభ్యునిగా నెల్లూరు జిల్లా పరిషత్తులో వుండే మహాభాగ్యం నాకు కలిగింది. యీ నాడు శాసన సభాధ్యక్షులుగా వున్నప్పటికి సామాన్య సభ్యునిగా వుండే మహాభాగ్యం లభించింది. ఆ స్థానానికి మీరు హుందాతనాన్ని చేస్తారనే విషయంలో ఎట్టి సందేహము లేదు. సత్సంప్రదాయాలను సృష్టించి శాసనసభా చరిత్రలో నూతన అధ్యాయాన్ని సృష్టించగలరని సువర్ణాక్షరాలతో లిఖించబడగలదనటంలో ఎట్టి సందేహము లేదని మనవిచేస్తున్నాను. నేడు అన్ని తరాలవారు, అన్నిపార్టీల వారు తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆనాడు శ్రీకృష్ణుడు ముందుగా నువ్వువచ్చినా మునుముందుగా అర్జునుని చూశానని చెప్పి పాండవపక్షపాతి అనిపించుకున్నాడు. తమరు అలా కాక అన్నివర్గాలవారిని, అన్ని పార్టీల వారిని సమాన దృష్టితో చూస్తూ తమరు ఇచ్చే ప్రతిరూలింగు ఒక వజ్రంగా రూపొందించబడాలని ఆశిస్తున్నాను. మీ ఇంటి పేరు దివి. దివి అంటే స్వర్గం. స్వర్గం అంటే అది ఉన్నత స్థానం. ఈ నాడు శాసన సభలో ఆ ఉన్నత స్థానానికి తమను ఎన్నుకొని దివిని సార్థకనామం

చేశారు. తమరు ఆ పదవిని అలంకరించటానికి దీని నుంచి శుభవిక వచ్చారు. అయినా ఈ స్థానం స్వర్గతుల్యమైన స్థానం కాదు It is not a bed of roses but it is a bed of thorns. ఇది ముళ్ల కిరీటం మీరు న్యాయం కల్పిస్తూ సక్రమమైన పంథాలో యీ సభను నడిపించగలరనే నమ్మకం నాకు వుంది. యీ నాడు ప్రతిపక్షంలో స్టాల్వర్ట్స్ గెలిచారు, తమ పేరు కొండయ్య గారు నిండుకుండగా చెల్లించని విరగని కుండ మాదిరిగా వ్యవహరిస్తూ, సభను ప్రశాంతవాతావరణంలో, నూతన సాంప్రదాయాలను సృష్టిస్తూ నడుపుతారని ఆశిస్తు మరొకసారి నా అభినందనలు అందచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

*Smt. Roda Mistry :—Speaker Sir, on behalf of the women of both the Houses and on my own behalf it is my proud privilege to congratulate you today. Indeed it is a great day for us to have you as the Speaker. We have heard much about your kind heartedness which is particularly needed in our midst today. Our memories are still fresh of the goodness of Sri Kaleswar Rao who took particular intrest to train new Members especially lady legislators. There are fresh entrants amongst ladies in this House now. We hope that the Principle of Sri Kaleswar Rao of helping them will be followed by you. As on date the population of women in our State and country is almost 50 per cent and ladies in the House represent this large section. We assure that we will do well. We ask for privileges and we are sure that our rights will be protected. We may be few here but we represent 50% of the population and we assure that the ladies in the House will represent their interests very well. Once again we take this opportunity to welcome you most heartily and we hope that you will give us our rights, if not any privileges, which we are not asking for. Thank you very much. 11-10 a.m.

శ్రీ డి. రవీంద్రనాయక్ (దేవరకొండ) :— తమరు ఆరవ శాసన సభకు ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు గిరిజనుల తరఫున అభినందనలు తెలుపుతున్నాను. ముఖ్యంగా యీ ఆరవ శాసనసభకు గిరిజనులను'డి—లంబాడి జాతులనుండి— మొట్ట మొదటిసారిగా నలుగురు సభ్యులు వచ్చారు. అనాదిగా ఎన్నో సమస్యలకు గురి అవుతున్న హరిజన గిరిజన జాతులయొక్క రాజ్యాంగ హక్కులను పరిరక్షించాలని యీ సారి యువకులు చాలా మంది వచ్చారు. వారందరికి తగిన ప్రోత్సాహం కల్పించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. హెచ్. శ్యామలరావు (చీపురుపల్లి) :— అధ్యక్షా, చరిత్రాత్మక మైనటువంటి యీ శుభ సమయంలో తమరు యీ శాసనసభకు అధ్యక్షులుగా ఎన్నిక కావడం ఆనందదాయకమైన విషయం ఇంత ప్రత్యేక విశిష్టత కలిగిన మీ ఎన్నిక భవిష్యత్తులో ఒక తత్సాంప్రదాయాన్ని నెలకొల్పి ఆదర్శప్రాయంగా వుండగలదని మేము ఆశిస్తున్నాము. ఇంతకుముందు పెద్దలు విశిష్టమైనటువంటి మీ వ్యక్తిత్వమును గూర్చి మీ అనుభవాన్ని గూర్చి చెప్పియున్నారు గనుక ప్రత్యేకించి చెప్పవలసిన అవసరములేదని భావిస్తున్నాను. ముఖ్యంగా శ్రీకాకుళం

జిల్లాకు సంబంధించి చెప్పాలంటే బలహీనవర్గాలకు చెందినవారు మరియు చాలా మంది గిరిజనులు వున్నారు. ఈ శాసనసభలో కూడ చాలా మంది బలహీన వర్గాలకు చెందినవారు యువకులు వున్నారు. వారందరికి తగినటువంటి ప్రోత్సాహం తమ నుండి లభిస్తుందని ఆశిస్తున్నాను ముఖ్యంగా ఎన్నికలముందు దేశములో రాష్ట్రములో ఉన్నటువంటి పరిస్థితుల దృష్ట్యా బహుశ కొన్ని సందర్భాలలో ఇక్కడ ప్రభుత్వం ఏర్పడినా అవసరమైతే రాష్ట్ర పరిస్థితుల దృష్ట్యా కొన్ని సంధర్భాలలో ప్రతిపక్షముగా వ్యవహరించవలసిన అవసరంరావచ్చు. అటువంటి పరిస్థితులలో ముఖ్యంగా యువతరానికి బలహీనవర్గాలకు, వెనుకబడిన వర్గాలకు చెందినవారికి తగిన త ప్రోత్సాహం యివ్వవలసిన అవసరం వుంది. ముఖ్యంగా ఏ బడుగు వర్గాల ఆదరాభిమానాలతో, వెనుకబడిన, హరిజన గిరిజన వర్గాలఆదరాభిమాలతో వచ్చామో ఆ ప్రజల తాలూకు ఆశయాలను యిక్కడ ప్రతిబింబి ప చేయడానికి తగినటువంటి అవకాశము. ప్రోత్సాహం యివ్వగలరని ఆశిస్తూ యువకుల తరపున మరొకసారి మీకు అభినందనలు తెలియజేస్తున్నాను.

శ్రీ బి. నిరంజనరావు (మల్లేశ్వరం):— అధ్యక్షా, ఈ ప్రత్యేకత మీకు దక్కింది. మీరు యీ సభకు అధ్యక్షులుగా ఎన్నిక కావటం రాబోయే 5 సంవత్సరాలలో కూడా యీ శాసన సభ హుందాతనంగా నడుస్తుందనడములో ఏమీ అనుమానం లేదు. మీరు మితభాషి. ఇకముందు మితభాషిగా వుండడానికి వీలు లేదు. ఒక్కొక్కసారి ప్రతిపక్షములో వున్నవారు అనేక సమస్యలను లేవదీస్తారు. ఇందాక ఎవరో చెప్పినట్లు కొండను కదలించి మా అభిప్రాయాలను అర్థం చేసుకొని తమరు ప్రతిపక్షాలవారికి సముచితమైనటువంటి స్థానాన్ని యిస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. వెంకయ్యనాయుడు(ఉదయగిరి):—అధ్యక్షా, ఆంధ్ర రాష్ట్ర శాసనసభకు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా తమరుఎన్నికైనందుకు తమకు అభినందనలు తెలియజేస్తున్నాను. మీవ్యక్తిత్వం నాకు చిరపరిచితము. వయస్సులో చాలా చిన్నవాడిని అయినా నాకు మీతో పరిచయం కలగడం మహాభాగ్యం. ఒక విషయం చెప్పడానికి నిలబడ్డాను. మా నాయకులు సర్దారు గౌతు లచ్చన్నగారు మనవి చేసినట్లు యీ సభలో దాదాపు 203 మంది మొదటిసారిగా వచ్చినవారు వున్నారు. వారిలో ముఖ్యంగా వంద మందికిపైగా 40 సంవత్సరాల లోపువారు వున్నారు. చాలా మందికి శాసన సభ వ్యవహారాల గురించి తెలిసి వుండదు. అందువల్ల భవిష్యత్తులో జరిగే చర్చా కార్యక్రమాలలో మా అందరికి మార్గదర్శకులై మేము చిన్నపొరపాట్లు చేసిన—సాంకేతికమైనటువంటి కారణాలవల్ల లెజిస్లేచరు సెక్రటేరియట్ లో వున్న అధికారులు మేము పంపిన ప్రశ్నలను త్రోసివేస్తే - మీరు మాకు మార్గదర్శకులై యువకులు అయిన మేము రాష్ట్ర శాసనసభ కార్యక్రమాల్లో—ప్రతిపక్షములో వున్న యువకులైనా ప్రభుత్వ పక్షములో యువకులైనా ఎవరైనాసరే—పార్టీలోని మా వాణి రాష్ట్ర ప్రజలకు వినిపించేలా చేయగలరని ఆశిస్తున్నాను. రాష్ట్రమంత్రి వర్గములో కూడా చాలా మంది కొత్త శాసన సభ్యులు వున్నారు, శాసన సభ్యులు కానివారు వున్నారు. మా ప్రశ్నలకు సాంకేతిక కారణాలవల్ల సక్రమంగా సమాధానాలు చెప్పలేని పరిస్థితి

వచ్చినప్పుడు, తమరు వారికి మాకు కూడా మార్గదర్శకత్వం వహించాలని కోరుతూ మరొకసారి అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

మొగల్ సైపుల్లా బేగ్(పీలేరు):— అధ్యక్షమహాశయా, తమరు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం యీ సభకే గాక ఆంధ్రరాష్ట్ర ప్రజలకే గర్వ కారణం. ప్రతిపక్షానికి చెందినవారు అయినా ప్రజలచే ఎన్నుకోబడిన వారే. అందరు సమానమే, వారి వారి నిష్పత్తిని దృష్టిలో పెట్టుకొని వారి వారి హక్కులను కాపాడాలని. మిగితా వారికి తగిన న్యాయం కలుగజేసి యీ రాష్ట్ర ప్రజల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కొత్తగా వచ్చినవారికి, స్త్రీలకు, మిగతా వారికి తగిన న్యాయం కలుగజేసి యీ రాష్ట్ర గౌరవప్రతిష్టలను యినుమడింపజేసి కీర్తి ప్రతిష్టలను పొందాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. వాసుదేవరావు(కోదాడ):— అధ్యక్షా. మీరు ఏకగ్రీవంగా సభకు అధ్యక్షులుగా ఎన్నిక అయినందుకు హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ముఖ్యంగా గౌరవ సభ్యుల హక్కులను పరిరక్షించడమేగాకుండా ప్రభుత్వ విధానాలు ప్రజల సమ్మతంగా అమలు పరచడానికి అనువుగా శాసనసభ నిర్ణయాలను తు. చ. తప్పకుండా అమనుపరచవలసిన పెద్ద బాధ్యత తమరు స్వీకరించవలసిన అవసరం వుంది. ప్రభుత్వంలో ఎవరు వున్నా వారు చేసే పని మంచిది అనిపించుకోవాలని చూస్తారు. ప్రభుత్వం చెప్పలేని విషయాలను ప్రతిపక్షములో వున్న వారు ఎలిగెత్తి చెప్పినప్పుడు వాటి విషయమై తు. చ. తప్పకుండా న్యాయపంథాలో తీసుకువెళ్ళి ప్రభుత్వ విధానాలలో తీవ్ర మార్పులు తీసుకురావలసిన అవసరముందని మనవి చేస్తూ మరొకసారి తమకు అభినందనలు తెలుపుతున్నాను.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావు(ఉయ్యూరు):— అధ్యక్షా, ఈ ఆరవ ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఏకగ్రీవంగా మీరు అధ్యక్షులుగా ఎన్నిక అయినందుకు ప్రత్యేకంగా అది మీ వ్యక్తిత్వానికి మీ మంచితనానికి మీ మీద యీ సభలో అన్ని పక్షాల సభ్యులకు వున్నటువంటి విశ్వాసానికి మచ్చుతునక అని భావిస్తున్నాను. నాకు ముందు మాట్లాడినటువంటి శ్రీ పరుశురామనాయుడు గారు మనవి చేసినట్లు అత్యవసర పరిస్థితి కాలములో ప్రజాస్వామ్య సాంప్రదాయాలను కొన్నింటిని కాల రాసి శాసనసభ నియమాలలో చేసినటువంటికొన్ని చెడు మార్పులను తిరిగి మార్పు చేసి ప్రజాస్వామిక పద్ధతిలో శాసనసభ భవిష్యత్తులో రాష్ట్రానికి యితోధిక సేవ చేసే విధంగా అధికారపక్షము వారు కృషి చేస్తారని. వారికి మాకు కూడ మీరు అవసరమైనటువంటి సందర్భాలలో తండ్రిలాగ సలహాలు యిస్తూ యువకులుగా ప్రప్రథమముగా శాసనసభలో అడుగు పెట్టినవారికి శాసనసభలో గాని మీ చాంబరులో గాని అవసరమైనప్పుడు కబురుచేసి మా లోటుపాట్లు వుంటే సాంకేతిక తప్పులు వుంటే సరిదిద్ది మాకు మార్గదర్శకత్వం వహించి భవిష్యత్తులో మన శాసనసభ మీ అధ్యక్ష పదవి కాలములో విస్మృతిన్న చరిత్రను సృష్టించగలదని ఆశిస్తూ మరోసారి మీకు అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

11

శ్రీ ఎస్. సాంబయ్య(చిలకలూరిపేట):— సభాధ్యక్షా, మీరు ఈ నాడు ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు హృదయపూర్వకమైన శుభాకాంక్షలు అందజేస్తు

న్నాను. ఈ సందర్భంలో తమకు ఒక విషయం మనవిచేస్తున్నాను. ప్రజల యొక్క అవసరాలు, ప్రజా జీవితం కేవలం రూల్సులో ఇమిడి ఉంటాయని, రూల్సుకు లోబడి ఉంటుందని అనుకోవడం సరైన విషయం కాదు. అలాగ అనుకోవడం కాంప్లికేషన్సుకు దారితీస్తుంది. అందుచేత అవసరమైన సమయంలో రూల్సును మార్చుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. కనుక అటువంటి రూల్సును ప్రజాఅవసరాలకు అనుగుణ్యంగా ఉండి తోడ్పడే విధంగా మార్చి సహాయపడతారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (హిమయత్‌నగర్) :— అధ్యక్షా, మీరు సభాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సంతోష సందర్భంలో ఎక్కువగా ఉపన్యసించవలసిన అవసరం లేదు. ఈ సందర్భంలో మిమ్ములను అభినందిస్తున్నాను. మీరు ఈ గౌరవానికి అర్హులు. మీరు ఈ సభాగౌరవాన్ని, సభా మర్యాదను— ముఖ్యంగా ప్రతిపక్షాలయొక్క హక్కులను కాపాడడంలో వెనుకాడరని మనవి చేస్తున్నాను. మహాత్మాగాంధి స్పీకరు నిష్పక్షపాతిగా ఉండాలి,— నిష్పక్షపాతంగా ఉండుటకు ఏవిధంగా వ్యవహరించాలి అని కొన్ని సూక్తులు చెప్పారు. మీరు ఆ సూక్తులను అనుసరిస్తారని ఆశిస్తున్నాను. ప్రతిపక్షంలో తక్కువమంది సభ్యులే ఉంటారు. ప్రజాస్వామ్యం సక్రమంగా జరగాలంటే మీరు ప్రతిపక్షాలకు ఎక్కువ సమయాన్ని ఇవ్వాలని మనవిచేస్తున్నాను. శ్రీమతి రోడా మిస్త్రీగారు ఇంతకు ముందు చెప్పినట్లు ఈ పర్యాయము స్త్రీలు చాలా తక్కువమంది వచ్చాము. ఇంతకు ముందు ఈ శాసన సభలో 26 మంది శాసన సభ్యురాండ్రు ఉండేవారు. 9 మంది మాత్రమే ఎన్నికై వచ్చాము. మేము జనాభాలో 50 జనాభా కలిగినటువంటి స్త్రీలయొక్క విషయాలను గూర్చి, స్త్రీలయొక్క వ్యవహారాలను గూర్చి మాట్లాడవలసి ఉంటుంది. కాబట్టి స్త్రీ సభ్యురాండ్రు ఎప్పుడు అడిగినా వారికి ఎక్కువ సమయాన్ని ఇవ్వాలని ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. వి. చౌదరి:— అధ్యక్ష మహోదయా, తమరు ఏకగ్రీవంగా సభాధ్యక్షులుగా ఎన్నికైనందుకు నా హృదయపూర్వక శుభాకాంక్షలను అందజేస్తున్నాను. సభాధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకోవలసిందని సభానాయకుడు కోరినమీదట ప్రతిపక్షాలవారు అందుకు అంగీకరించి ఈ సత్సంప్రదాయాన్ని నెలకొల్పారు. అణోరణీయాన్ మహతో మహీయాన్ అన్నట్లు తమరు విద్యాభ్యాసం నుంచీ ఎన్నో కార్యక్రమాలలో పాల్గొని వచ్చిన ఫలితంగా మహోన్నతమైన స్థానం ఆక్రమించడానికి అవకాశం కలిగిందనేది నిర్వివాదమైన విషయం.

Sri S. Jaipal Reddy(Kalwakurty):—Sir, on a point of order -can a Minister without being a Member of the House speak on a business that does not concern his portfolio ; That is the point of order.

Mr. Speaker:— He is a Minister with collective responsibility and he is quite in order when he speaks on it.

శ్రీ పి. వి. చౌదరి:— దేశంలో మన సభకు ఉన్న ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకొనిపోవుటకు భగవంతుడు తమకు శక్తి, బలం ఇవ్వాలని ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

Sri S. Jaipal Reddy:—Mr. Speaker, Sir, -I rise to offer my heart-felt felicitations on your unanimous election as Speaker of the House. I am sure that your unanimous election will enable you to function without fear or favour. As you know, Sir, the Treasury Benches always abound in numbers, but not necessarily in quality. The Opposition Benches though relatively few in number, are this time full of quality, talent and ability. Sir, we cannot also forget that the Opposition Benches though smaller in number in the House are larger among the people of Andhra Pradesh. They represent 61% of the population of Andhra Pradesh. Therefore the weightage of the Opposition is not a matter of charity; it is a matter of right. Those people we are small n number are under-privileged. If they are to be made equal to those who are not, privileged treatment is required and I am sure you will be able to mete out this privileged treatment to the under-privileged opposition in the House.

Sir, in the life of this House many occasions will arise when the Chair will be faced with the difficult task of taking bold decisions, which may embarrass the powers that be and I am sure that this unanimous election of yours will enable you to take such decisions. Our floor leader, Dr. Chenna Reddy is not merely tough but also sportive and I am sure he will be able to take your hard decisions in his stride which is quite large.

Sir, with these few words, I extend my co-operation to you in your functioning as the Chairman of the House. Thank you.

శ్రీ సి.హెచ్. ఎర్రయ్య (ఎల్లందు) :— అధ్యక్షా, ఈ 6 వ శాసనసభకు తమరిని అన్ని పక్షాలవారు ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నుకోవడం హర్షదాయకమైన విషయం. మీకు ఉన్నటువంటి రాజకీయానుభవంతో, పరిజ్ఞానంతో ఈ సభకు న్యాయం చేకూర్చగలరనే విశ్వాసం మాందరికీ ఉంది. ఈనాడు ఈ శాసన సభలో వెనుకబడిన వర్గాలకు ప్రాతినిధ్యం వహించుటకు యువ ప్రతినిధులు చాలామంది ఉన్నారు. ప్రజలకు సేవ చేయగలరనే నమ్మకంతో ప్రజలు వీరిని ఎన్నుకున్నారు. కాబట్టి ప్రజావసరాలు తీర్చడానికి ఈ ప్రజా ప్రతినిధులయొక్క సహాయ సహకారాలను తీసుకోనగలరని భావిస్తున్నాను. కొండంత ఆశతో కొండయ్యగారిని అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. కాబట్టి మీరు కొండంత హుందాతనంతో ఈ శాసనసభ కార్యకలాపాలను నిర్వహించగలరని భావిస్తున్నాను. ఈ సందర్భంలో హరిజన శాసనసభ్యుల పక్షాన నా ఆర్థిక అభినందనలు తెలియజేస్తూ భగవంతుడు మీకు ఆయురారోగ్య అయిశ్వర్యములను కలుగ చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి.హెచ్. కిష్టయ్య (షాద్‌నగర్) : అధ్యక్షా, మీరు 6 వ శాసనసభకు 11.30 a.m.
అధ్యక్షులుగా అన్ని పక్షముల వారిచే ఏకగ్రీవముగా ఎన్నుకోబడడం ముదావహం. మీ రాజకీయ చరిత్ర చూస్తే, మీరు చేసిన సేవకు ఇది నిదర్శనమని నేను భావిస్తున్నాను. శాసనసభలోని యువతుల తరఫున, హరిజన, గిరిజన, వెనుకబడిన

తరగతులవారి తరఫున, ఆంధ్ర ప్రజల తరఫున మీకు ఈ అవకాశం లభించినందుకు పడుకొండల వెంకటేశ్వరస్వామి మీకు ఆయురారోగ్యాలు కలుగజేయగలరని ప్రార్థిస్తున్నాను.

శ్రీ ఎన్. పి. వెంకటేశ్వర చౌదరి (చిత్తూరు) :— అధ్యక్షా, మీరు ఏకగ్రీవంగా ఎన్నికై అధ్యక్షస్థానాన్ని అలంకరించినందుకు మనఃపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను, స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న పెద్దలు చాలా మంది ఈ సభలో ఉన్నారు. ఆ స్వాతంత్ర్య సమరం జరుగుతున్నప్పుడు, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పుట్టినవారు కొందరు కొత్తగా ఈ సభలోకి వచ్చారు. అటువంటి పెద్దలు ఉన్న ఈ సభలో సత్సంప్రదాయాలను నెలకొల్ప డానికి సర్వదా ప్రయత్నం చేయగలమని, అందుకు మీ సహకారం ఉండాలని కోరు తున్నాను.

శ్రీ బి. టి. ఎల్. ఎన్. చౌదరి (అనంతపురం) :- అధ్యక్షా, ఆరవ శాసన సభకు మీరు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను. ప్రతిపక్ష సభ్యులు న్యాయంగా గురించి చెప్పారు మా పాలకపక్షం దానిలో ఏ విధంగానూ తీసిపోదు. రైతు కూలీల పక్షాన, వెనుక బడిన తరగతుల పక్షాన మా హృదయపూర్వక సహకారం ఉండగలదని తెలియ జేస్తున్నాను.

శ్రీ మొక్కపాటి వెంకటేశ్వరరావు (నందిగామ) :—అధ్యక్షా, తమరు ఆరవ శాసనసభ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు నా హృదయపూర్వక ధన్యవాదాలు అర్పిస్తున్నాను. ఈ విపత్కర పరిస్థితులలో మిమ్ములను స్పీకరుగా ఇటు ప్రతిపక్షాలు, అటు ప్రభుత్వపక్షం కూడా ఎన్నిక చేసిన మహత్ భాగ్యం మీకు దక్కింది. మీరు సభ హుందాతనాన్ని కాపాడుతారని ప్రతిపక్షాలకు న్యాయం చేకూర్చుతారని, మా యువకులయొక్క హక్కులను కూడా కాపాడుతారని ఆశిస్తూ భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె. పాపయ్య (రామన్నపేట) :—అధ్యక్షా, మీరు ఈ ఆరవ శాసన సభకు ఏకగ్రీవంగా అన్ని పార్టీల నాయకులచేత ప్రతిపాదించ చేయబడి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఎంతో గౌరవనీయమైన విషయమని భావిస్తున్నాను. అన్ని పార్టీలవారు కూడా మీ గొప్పతనాన్ని, మీ నిష్పక్షపాతాన్ని కొనియాడడం ఈ సభయొక్క గర్వకారణమని మనవిచేస్తున్నానుని. మేము అందరం యువకులం: కొత్తవారం, ఈ సభకు మమ్మల్ని అశేష జనం పంపించారు కాబట్టి, మీరు పెద్దలుగా, శాసనసభలో మేము ఎలా నడచుకోవాలో మాకు ట్రయినింగ్ ఇచ్చే పద్ధతిలో మాకు అవకాశం ఇస్తారని ఆశిస్తున్నాను. బలహీన వర్గాలు మాపై పెట్టుకొన్న ఆశలను మేము ఈ సభలో తెలియజేసేందుకు అవకాశం ఇస్తారని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు మీకు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించమని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి హెచ్. జంగారెడ్డి (శ్యాంపేట) :— అధ్యక్షా, మీరు సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు అభినందిస్తున్నాను కేంద్రంలో జనతాపార్టీ ఎట్లాంటి సంప్రదాయాన్ని నెలకొల్పిందో ఇక్కడకూడా డా. చెన్నారెడ్డిగారు

డెప్యూటీ స్పీకరు పదవిని ప్రతిపక్షానికి ఇవ్వడానికి అంగీకరించినందుకు వారిని కూడా అభినందిస్తున్నాను. ఈ సభలో ఇంగ్లీషు ఎక్కువగా నడుస్తున్నది. ఆంధ్రప్రదేశ్ తెలుగు రాష్ట్రం అయినప్పటికీ కూడా మంత్రుల సమాధానాలు, స్పీకరు రూలింగులు అన్నీ ఇంగ్లీషులోనే ఉంటున్నాయి. మీరు సాధ్యమైనంత వరకు తెలుగులోనే వ్యవహరిస్తూ, ఇంగ్లీషులోనుంచి తెలుగులోకి తర్జుమా చేయడం కాకుండా, తెలుగులోనుంచి ఇంగ్లీషులోకి తర్జుమా చేయించే పద్ధతిని అనుసరిస్తారని ఆశిస్తున్నాను. 61 శాతం ఓట్లు ఉన్న ప్రతిపక్షాల సభ్యుల సంఖ్య 118 వరకు ఉంది. ప్రతిపక్ష సభ్యులకు ఎక్కువ సమయం కేటాయించి పాలక పక్షాన్ని అదుపులో పెట్టేందుకు ప్రయత్నిస్తారని ఆశిస్తున్నాను. శ్రీ నీలం సంజీవరెడ్డిగారి సంప్రదాయాన్ని అనుసరిస్తూ సభాపతిగా ఎన్నికైనందున మీరు పార్టీకి రాజీనామా ఇస్తారని ఆశిస్తున్నాను. భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ఇవ్వగలందులకై ప్రార్థిస్తున్నాను.

శ్రీ కె. వెంకట్రామయ్య (గూటి) :—అధ్యక్షా, మీరు ఈనాడు ఆరవ శాసనసభకు అధ్యక్షులుగా ఎన్నికైనందుకు అభినందిస్తున్నాను. మీరు 18 సంవత్సరాలుగా లీగల్ ప్రాక్టీసు చేస్తున్న సంగతి మాకు బాగా తెలుసు. మీరు ఏ సమస్య వచ్చినా బాగా తరచి చూచి పరిష్కరిస్తారు. ఆ అనుభవం ఈనాడు శాసనసభా కార్యక్రమాలు నిర్వహించడంలో మీకు ఎంతగానో తోడ్పడుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆంధ్రప్రదేశ్‌లోని అశేష ప్రజానీకము చాలమంది యువకులను, కొత్తవారిని ఈ శాసనసభకు పంపించింది. హేమాహేమీలైన పెద్దలే కాకుండా చాలామంది కొత్తవారు కూడా శాసనసభకు వచ్చారు. వారిపై ఎంతో ఆశతో ప్రజలు వారిని పంపించారు. మీ హయాములో అన్ని పక్షాల అభిప్రాయాలకు అవకాశము ఇస్తారని ఆశిస్తున్నాను. ప్రతిపక్షాలకు ఎక్కువగా అవకాశాలు ఇవ్వాలని కొంతమంది అన్నారు. ఎలాంటి హెచ్చుతగ్గులు లేకుండా అందరికి సమాన అవకాశాలు ఇవ్వాలని కోరుతున్నాను. శ్రీ జైపాల్‌రెడ్డిగారు 62 శాతం వరకు వచ్చాయి కనుక తమకు ఎక్కువ అవకాశాలు ఇవ్వాలన్నారు. డైమండుకు ఎన్నో కోణాలు ఉంటాయి. ఏ కోణంలో నుంచి అయినా అనేక రంగులు చూడవచ్చు. అందరికి ఎక్కువగా అవకాశాలు ఇవ్వాలని కోరుతున్నాను. ఇప్పుడు జైపాల్ రెడ్డిగారు పాయింట్ ఆఫ్ ఆర్డరు తెచ్చారు. అప్పుడే దాని విషయములో మీరు మీ నైపుణ్యము చూపించారు. చాలా సంతోషకరమైన విషయము. ఈ శుభ సమయములో ఎక్కువ సమయము తీసుకోకుండా దేవుడు వారిని ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ మొత్తం మన హిందూదేశములో ఉన్న వాటికంటే ఎక్కువ ఉన్నత స్థానానికి తీసుకుపోయేలా సర్వ విధాలా కాపాడాలని కోరుతూ ఈ అవకాశాన్ని నాకు ఇచ్చినందుకు నేను వారిని అభినందిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు):—సభ్యులకు నా నమస్కారములు. 11-40 a m
చెన్నారెడ్డిగారికి; శాసనసభ గేలరీలో కూర్చొన్న వారికి, ప్రెస్ వారికి కూడా నా నమస్కారములు. నాకు ఏ పార్టీలోనూ కూడా టిక్కెట్టు ఇవ్వలేదు. నేను

ఇండిపెండెంటుగా గెలిచాను. గెలిచిన తరువాత కూడా అప్పుడు మాకు శాసనసభ గురించి ఇంకా తెలియదు మీరు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం దానిని అన్ని పార్టీల వారూ ఆమోదించడం చాలా సంతోషముగా ఉంది. నన్ను ప్రజలు ఇండిపెండెంటుగా గెలిపించారంటే వారి కష్టసుఖాలు నేను శాసనసభవరకు మోసుకువెడతానని. ఆ విశ్వాసముతోటే వారు నన్ను గెలిపించారు కాని నేనేమీ పెద్ద తెలివైన వాడినని కాదు. నాకు అప్పుడే ఇక్కడి కాళ్ళు వణుకుతున్నాయి. నాకు అనుభవము లేదు. నేను ఎలాగ గెలిచానో ఆ భగవంతునికే తెలియాలి. అయితే నేను స్పీకరుగారికి మనవి చేసేది ఏమంటే నేను ఇండిపెండెంటుగా ఎన్నికయ్యాను. నాకు ఇక్కడ ఏమీ తెలియదు. అనేకమంది యువకులు కూడా ఎన్నికయ్యారు. ఎక్కువ మంది యువకులు ఈ అసెంబ్లీకి రావడను వారికి అనుభవము లేకపోవడం ఆందోళనకరంగా ఉంటుంది కాబట్టి తమరు దయచేసి యువకులకు, ముఖ్యంగా, ఇండిపెండెంటుగా ఎన్నిక అయిన మాకు కొద్దిగా అవకాశములు ఇవ్వడమే కాకుండా అన్ని రకాలుగా ప్రోత్సాహము ఇచ్చి మమ్ములను ఈ అయిదు సంవత్సరములలో మంచి అనుభవము కలిగేలా తీర్చి దిద్దుతారని ఆశిస్తున్నాను. మాకు చెన్నారెడ్డిగారి అండదండలు కూడా ఉంటాయని ఆశిస్తున్నాను. వారు చెప్పినట్లుగా మొత్తము 24 గంటలూ కాకుండా తప్పని సరిగా రోజుకు 12 గంటలు పని చేస్తామని మాట ఇస్తూ నేను మాట్లాడిన దానిలో ఏమయినా తప్పులు ఉంటే క్షమించవలసినదిగా ప్రార్థిస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ సంతోష్ రెడ్డి (ఆర్మూరు) :—అధ్యక్షా, ఈ రాష్ట్ర ఆరవ విధానసభకు మీరు ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు నా హృదయపూర్వక అభినందనలు తెలియ చేస్తున్నాను. అయితే నేను ఈ విధానసభకు మొట్టమొదటిసారిగా ఎన్నిక అయ్యాను కాబట్టి నాకు ఈ కార్యక్రమాలలో అనుభవము లేదు. అనుభవము లేకపోయినప్పటికి అవగాహన చేసుకోడానికి ప్రయత్నం చేస్తాను ఈ శాసన సభకు అనేకమంది యువకులు ఎన్నిక అయ్యారు. మీరు అందరికి సరయిన అవకాశం ఇచ్చి నిష్పక్షపాతముగా ఉంటారనే నమ్మకముతో ఉన్నాము. ఇప్పుడే గౌరవసభ్యులు చెప్పినట్టుగా మీరు ఈ శాసనసభా కార్యక్రమాలలో నిష్పక్ష పాతముగా వ్యవహరించి అందరికి అవకాశం ఇస్తారని మాకు సంపూర్ణమైన విశ్వాసము ఉంది. కొంతమంది ప్రతిపక్ష సభ్యులు మేము రాటుదేరిన వారము, మాకు తెలివితేటలు ఎక్కువ మాకు ఎక్కువ అవకాశాలు ఇవ్వాలనే భావము తెలియ చేశారు. ఈ రాష్ట్ర శాసనసభకు ఎన్నిక అయిన ప్రతివారిలో ఒకరు గొప్ప వేరొకరు తక్కువ అనే భావము లేకుండా అందరూ సమానమే అన్న విశ్వాసము మాకు ఉన్నది. మరి పెద్ద అనుభవము మాకు ఉండకపోవచ్చు. అనుభవము లేని వారికి ప్రోత్సాహము ఇచ్చి రాష్ట్ర సంక్షేమాన్ని తీర్చిదిద్దేలా మీరుచూడాలి. మాకు మీమీద పూర్తి విశ్వాసము ఉంది. ఈ సందర్భముగా మీకు నా కృతజ్ఞతలు తెలియజేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు అభినందనలు తెలియజేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

*Sri H. Satyanarayana (Adoni): Mr. Speaker Sir, Before I congratulate you, I would like to congratulate the Leaders of the Opposition

who have very graciously co-operated with the Treasury Benches in electing you unanimously. They have set up a very good tradition. I hope, the tradition will be kept up.

Mr. Speaker Sir, it is a matter of great happiness that a man of your stamp, a man of your stature has been elevated to the speaker ship. I hope, you will certainly keep up the traditions that have been kept up by the First Speaker of the Madras Assembly who happened to be an Andhra, Sri Late Bulusu Samba Murthy. It does not mean that the other Speakers who have succeeded him were less in that, probably they may be more talented. I hope and trust that you would keep up those traditions a little greater than them.

Finally, Mr. Speaker Sir, in a lighter vein I would like to tell you that one of our Hon'ble Members said that the Speakers do not usually look that side. But my experience as a member last time was, that side seems to be having some protection. All the Speakers, Mr. Rebala Dasaratharami Reddy and Sri P. Ranga Reddy always looked that side. It was very difficult from those of us to attract their attention. So, I would like to point out to you thal your sight will on both the sides. Further more, since most of the old members are sitting here I may make this remark because most of the members here are telling that they are very young and they should be given priority. In this trend they were speaking. I am afraid that people like us who have passed sixty years may not be given any chance. Therefore, I make a special appeal to you on behalf of myself and the old members to see that we also reflect the opinions which our constituency people have got. Thank you very much for giving this opportunity.

శ్రీ యన్. వెంకటరత్నం నాయుడు (రాపూరు) :—అధ్యక్ష మహాశయా, మీరుఆరవ శాసన సభాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయినందున నా హృదయపూర్వకధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మీ యోగ్యతలను ఆమోదించి యీ శాసన సభాధ్యక్ష పదవికి మిమ్ములను అభర్థిగా నిర్ణయించిన శాసనసభానాయకుడు చెన్నారెడ్డిగారికి, మీ అభ్యర్థిత్వాన్ని బలపరచిన అచ్చన్నగారికి, వెంగళరావు గారికి, సుందరయ్యగారికి నా అభివందనలు తెలియజేస్తున్నాను. మీ అభ్యర్థిత్వానికి సుందరయ్యగారి సపోర్టు కూడా ఉంది. ఇప్పుడు యీ శాసనసభకు ఎక్కువ అనుభవము కలవారు, అసలు అనుభవము లేనివారూ కూడా ఎన్నిక అయ్యారు. అనుభవము లేనివారిని చక్కగా సరిదిద్ది మంచి అనుభవజ్ఞులుగా తయారు చేస్తారనే విశ్వసిస్తున్నాము. మంచి అనుభవము గలిగిన వారిని ముందు పెట్టుకొని అనుభవము లేనివారు వారి వెనుక ఉంటు ముందుకు పోతారని దానికి మీరు అన్ని విధాల సహాయపడాలని కోరుతున్నాను. మీరు కలిగించే అవకాశాలు అందరూ వినియోగించుకోవాలని నేను ఆశిస్తున్నాను. ఇప్పుడు ప్రభుత్వ పక్షానికి ప్రతిపక్షానికి కూడా చాలామంది యువకులు ఎన్నిక అయ్యారు. వారు ఎంతో ఉత్సాహముతో పార్టీలను కూడా మరచిపోయి వారిని గెలిపించిన ప్రజలకు

ఎక్కువగా సేవ చేయాలనే విశ్వాసముతో ఉన్నారు. కాబట్టి తమరు ప్రభుత్వ పక్ష సభ్యుడని, ప్రతిపక్ష సభ్యుడని చూడక అందరికీ సమానమైన అవకాశం కలుగచేయాలని, యీ శాసన సభను చక్కగా తీర్చిదిద్దుతారని తమకు నా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ శెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ :—గౌరవసభ్యులకొక మనవి. ఇంకా మాట్లాడవలసిన వారు 30, 40 మంది వరకు వున్నారు. అందరినీ ఒక్కొక్క నిముషం సేపుమాత్రం తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

*శ్రీ యన్. యస్. యన్. రెడ్డి (విశాఖపట్నం-2) :—అధ్యక్షా, మీరు పోటీ లేకుండా యీ శాసనసభకు అధ్యక్షులుగా ఎన్నుకోబడినందుకు మీకు నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను, గౌరవ ముఖ్యమంత్రిగారు మర్రి చెన్నారెడ్డి గారు మీ గురించి పరిచయ వాక్యాలు చెప్పారు; మీ గుణగణాలు తెలియజేశారు. అందులో అతిశయోక్తి ఏమీ లేదు. జనతాపార్టి నాయకులైన గౌతు లచ్చన్న గారు ప్రతిపక్షం తరఫునుండి మిమ్మల్ని సమర్థిస్తూ, ప్రతిపక్షానికి మీరు చేయవలసిన పనులగురించి తెలియజేశారు. మన ఆంధ్ర ప్రాంతానికి చెందిన శ్రీ నీలం సంజీవ రెడ్డిగారు లోకసభ స్పీకర్‌గా అక్కడ అందరి, అన్ని ప్రతిపక్షాల మన్నలను పొందిన విషయం తమకు తెలుసు. తమరు కూడా అందరి మన్ననలను పొందుతారని నేను ఆశిస్తున్నాను. గంట క్రితం వరకు తమరు ఏ పార్టీకి చెందివున్నప్పటికి యిప్పటినుండి సభాధ్యక్షులుగా మీరు అన్ని పార్టీలకు అతీతంగా వ్యవహరించవలసి వుంటుందని మీకు మనవిజేస్తున్నాను. సాధారణంగా, కళాశాలలో జూనియర్స్ రాగానే సీనియర్సు హేళన చేస్తూ వుంటారు. అలాగే, శాసనసభ్యులుగా వచ్చిన జూనియర్స్‌తో సీనియర్స్ సహకరించడం అవసరం. వారికి మీరు రక్షణ కల్పించవలసిన అవసరం కూడా వున్నదని మనవిజేస్తున్నాను, అలాగే, మేమందరం జూనియర్స్ కావడంవలన మాకు ఎక్కువ అవకాశాన్ని మీరు యివ్వాలని ప్రత్యేకంగా మనవిజేస్తున్నాను. అధికార పక్షంలోని వారు సాధారణంగా, తమ పనులు మంత్రుల ద్వారా పూర్తిచేయించుకుంటుంటారు కాబట్టి వారు ఎక్కువగా మాట్లాడవలసిన అవసరం వుండదనుకుంటాను, అందుచేత ప్రతిపక్షంవారికి ఎక్కువ మాట్లాడవలసిన అవసరం వుంటుంది కాబట్టి, ఆ అవసరాన్ని గుర్తించి మీరు అవకాశం ఎక్కువగా మాకు యిప్పించాలని మనవిజేస్తున్నాను.

తరువాత, ప్రతివారు కూడ బలహీనవర్గాలకు, వెనుకబడిన వారికి సంబంధించి సహకరించాలని మనవిజేస్తున్నారు. ముఖ్యంగా, ముఖ్యమంత్రిగారు అదే నినాదంపై ఎన్నికయ్యారు. అందుచేత కాగితాలపైన మాత్రమే అది వుండకుండా ఆచరణ యోగ్యంగా జరగాలని, అందుకుగాను ప్రభుత్వ యంత్రాంగంకూడా సహకరించేటట్లు చూడవలసిన బాధ్యత మీపై వున్నదని నేను మనవిజేస్తున్నాను.

తరువాత, ఎమర్జెన్సీ కాలములో చాలా చట్టాలు చెయ్యబడ్డాయి. ఇప్పటికి కూడా అవి మార్పు కాలేదు. వాటిని వెంటనే మార్చకపోతే ప్రజలకు చాలా యిబ్బంది కలుగుతుంది. వాటిని మార్చడం విషయంలో కూడా తాము సహకరిస్తారని నేను ఆశిస్తూ మీరు ఏకగ్రీవంగా ఎన్నికయినందుకు—కొండంత మనిషి

అధ్యక్షస్థానంలో వున్నారు కాబట్టి, మేము చాలా ధైర్యంతో యిక్కడ కూర్చున్నాము. మాకు అవకాశం యిచ్చి, యీ శాసనసభను హుందాగా నడిపిస్తారని ఆశిస్తు, మరోకసారి ధన్యవాదాలు అర్పిస్తు విరమిస్తున్నాను.

శ్రీ కె. వి. సిద్దయ్య (పుత్తూరు) :— అధ్యక్షా, మిమ్ములను ఏకగ్రీవంగా ఎన్నుకున్న యీ సందర్భంలో అభినంధిస్తున్నాను. ఈనాడు మన ఆరవ శాసనసభలో పాలకపక్షం, ప్రతిపక్షం అంతా కలిసి మిమ్ములను ఏకగ్రీవంగా ఎన్నుకుని ఒక సత్సాంప్రదాయాన్ని సృష్టించాయి. ఈ సత్సాంప్రదాయాన్ని దీనికి పరిమితం చేయకుండా, శాసనసభాధ్యక్షుని ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు ఒక అవకాశం కల్పించే పద్ధతిలో యీ సత్సాంప్రదాయాన్ని పొడిగించాలని అన్ని పార్టీల నాయకులకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఎన్నికలలో పోటీ చేసి గెలిచి, తరువాత అన్ని పార్టీలు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోనే పద్ధతికంటె, అధ్యక్షుల వారిని ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నుకునే పద్ధతి అనుసరించాలని నేను అన్ని పార్టీల పెద్దలకు విజ్ఞప్తి చేస్తున్నాను.

తరువాత, పాలకపక్షంవారు, ప్రతిపక్షంవారు అంతా ఏకగ్రీవంగా తమను అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. అంతా తమను అభినందిస్తూ వుపన్యసించారు. అందరూ తమరు అధ్యక్షస్థానానికి న్యాయం చేకూర్చగలరనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అయిదు సంవత్సరాల తరువాత కూడా, అందరూ యిదే అభిప్రాయం కలిగినట్లుగా, సదభిప్రాయం కలిగివుండేటట్లుగా మీరు అందరియెడల, ఎలాంటి పక్షపాతం లేకుండా, ముఖ్యంగా ప్రతిపక్షంలోని వారికి ఎక్కువ అవకాశం కలగచేస్తారని ఆశిస్తూ యింతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై. నరసింహారెడ్డి (ముషీరాబాదు) :— అధ్యక్షా, మీరు శాసనసభ అధ్యక్షస్థానానికి ఏకగ్రీవంగా ఎన్నికయినందుకు అభినందనలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా, కేంద్ర జనతా పార్టీ ఏ పద్ధతి అవలంబించిందో ఆ పద్ధతినే యిక్కడ కూడ రాష్ట్ర ప్రభుత్వం అవలంబించినందులకు వారికి కూడ అభినందనలు తెలుపుతున్నాను. అయితే ఎమర్జన్సీ కాలములో కొన్ని చట్టాలు, అవకతవకలు జరిగాయి. మీ అధ్యక్షస్థానం నుండి వాటిని సక్రమంగా చేయించి, ప్రజలకు న్యాయం కలుగజేసేందుకు అనుగుణంగా, సరియైనపద్ధతిలో వుండేట్లు వాటినీ తిరిగి ఏర్పాటు చేయగలరని నేను ఆశిస్తున్నాను. ఇది ఆంధ్ర రాష్ట్రానికి శాసనసభ. ఇక్కడ తెలుగు భాషకు ఎక్కువ విలువ యివ్వబడుతుందని, ఆంధ్రప్రజల వాణిగా యీ శాసనసభ నిలుస్తుందని నేను ఆశిస్తున్నాను. ఇంగ్లీషుకు ఎక్కువ విలువ యివ్వకుండా, తెలుగుభాషకు ఎక్కువ విలువ యిచ్చి, తాము శాసన సభను నడుపుతారని ఆశిస్తూ, మరొకసారి నేను తమకు అభినందనలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ డి. కె. సత్యారెడ్డి (గద్వాల్) :— అధ్యక్షా, మీరు ఆరవ శాసన సభకు ఏకగ్రీవంగా ఎన్నికయినందుకు మిమ్ములను అభినందిస్తున్నాను. నాకు మీరు 25 సం.ల నుంచి బాగా తెలుసు. ఒక రైతు బిడ్డగా మీరు శాసనసభకు వచ్చినందుకు తమకు నా ధన్యవాదాలు తెలుపుతున్నాను. కాని, యిక్కడ అందరూ బలహీన వర్గాలు అంటారు. కాని, ఆంధ్రప్రదేశ్‌లో 75 పర్సెంట్,

80 పర్సెంట్ రైతులు ఎంత బలహీనంగా వున్నారో, రైతుబిడ్డగా మీకు బాగా తెలుసు. అందుచేత, రైతులకు సరియైన ప్రాతినిధ్యం యివ్వగలరని ఆశిస్తున్నాను చెన్నారెడ్డిగారు సత్సాంప్రదాయాన్ని తీసుకొచ్చారు. మీద్వారా వారిని కూడా అభినందిస్తున్నాను. అదేవిధంగా, మీరు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినట్లుగానే, డెప్యూటీ స్పీకరుగారు కూడా ఏకగ్రీవంగా ఎన్నుకోబడాలని, అటువంటి సత్సాంప్రదాయాన్ని కూడా ఏర్పాటు చేస్తారని ఆశిస్తూ, మీకు నా వైపునుంచి మరొక సారి అభినందనలు తెలుపుతూ నా ఉపన్యాసాన్ని యింతటితో ముగిస్తున్నాను.

శ్రీమతి యస్. జీవరత్నంనాయుడు (ఒంగోలు):—అధ్యక్షా, ప్రకాశము జిల్లా నుంచి మిమ్ములను ఎన్నుకోవడము మా జిల్లా అదృష్టము. ప్రకాశం జిల్లా ప్రకాశవంతం కావాలని మన ప్రియతమ నాయకులు శ్రీ చెన్నారెడ్డిగారు యోచించి, యీ నిర్ణయము తీసుకున్నందుకు వారికి నా ధన్యవాదాలు. మీకు భగవంతుడు ఆయురారోగ్యాలు, యశస్సు యిచ్చుగాక. ఈ అవకాశము ఇచ్చి నందుకు తమకు నా నమస్కారాలు.

శ్రీ సి. దాస్ (సత్యవేడు):—అధ్యక్షా, ఆరవ శాసనసభకు అధ్యక్షులుగా మిమ్ములను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మిమ్ములను అభినందిస్తున్నాను. మీరు చాలాకాలంగా లెజిస్లేటర్‌గావుండి ఎంతో అనుభవాన్ని గడించినారు, దానిని గుర్తించి సభానాయకులు తమను యీ పదవికి ఎన్నుకోవడం, అందుకు ప్రతిపక్ష నాయకులు కూడ తోడ్పడి, ఏకగ్రీవంగా చేసినందుకు వారినికూడా నేను అభినంది స్తున్నాను. ఈ వేదికను యిదివరకు చాలామంది అలంకరించి, చాలాహుందాగా నడిపి, సత్సాంప్రదాయాలను నెలకొల్పారు. అదేవిధంగా తమరుకూడ, అంత కంటేమిన్నగా నడపగలరనడంలో నాకు ఎలాంటి సందేహంలేదు. ఈ సందర్భంలో వెనుకబడిన హరిజన, గిరిజన సభ్యులు 44 మంది తరఫునా నేను మిమ్ములను అభినందిస్తూ, మీకు ఆ శ్రీనివాసుడు ఆయురారోగ్యాలు యిచ్చి, యీ సభను జయప్రదంగా నడిపించే శక్తి యిచ్చుగాక అని ప్రార్థిస్తూ యింతటితో విరమి స్తున్నాను.

12-00 Noon. శ్రీ జి. సిద్దయ్య (చెర్యాల):—గౌరవ అధ్యక్షా, మీ ఏకగ్రీవ ఎన్నిక సందర్భములో మా న్యాయవాదుల తరఫున మీకు ప్రత్యేక అభినందనలు తెలుపు చున్నాను. మీరు న్యాయవాదిగా ఉన్నందువలననే అన్ని ప్రతిపక్షాలు ఏకీభవించి మిమ్ములను ఎన్నుకోవడం జరిగింది. న్యాయవాద వృత్తికే మీరు వన్నె తీసుకు రావాలని మనవిచేస్తున్నాను. చరిత్రలో మీ పేరు చిరస్మరణీయంగా ఉండాలని, భగవంతుడు మీకు ఆయురారోగ్యములు యివ్వాలని ప్రార్థిస్తూ ముగిస్తున్నాను.

శ్రీ బి. బాలయ్య (కామారెడ్డి):—అధ్యక్షా, తాము అన్ని పార్టీల గౌరవ సభ్యుల యొక్క మన్ననల నంది సభాధ్యక్షునిగా ఎన్నుకోబడినందుకు తమకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేస్తున్నాను. డా॥ చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన ఈ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ నలుమూలల నుంచి ముఖ్యంగా వెనుకబడిన తరగతులకు సంబంధించినటువంటి చాలమంది యువజనులు సభ్యులుగా వచ్చినారు. వెనుకబడిన తరగతులకు

సంబంధించిన చాలమంది శాసన సభ్యులు వారి యొక్క సమస్యలు సభాముఖమున ఉంచే నిమిత్తమై ఎన్నో కోరికలతో ఉన్నారు. అటువంటి వారికి యీ సభా సమయంలో కొంత సమయం ఎక్కువగా యివ్వాలని కోరుతున్నాను. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ మత్స్యపారిశ్రామికుల తరఫున కేవలం యిద్దరు మాత్రమే శాసన సభ్యులుగా యిక్కడకు వచ్చినాము. మత్స్యపారిశ్రామికుల సమస్యలు సభా ముఖమున పెట్టవలసి యున్నది. అటువంటి సందర్భములో మేము కోరినప్పుడు కొంత సమయము మాకు ప్రత్యేకంగా కేటాయించాలని కోరుతున్నాను. కొండా నామధేయంతో ఉన్నవారు సభాధ్యక్షులుగా అయినారు. తమకు పూర్వము కూడా కొండా లక్ష్మణ్ బాపూజీగారు యిక్కడ ఉన్నారు. కొండ అంటే చలించనిది. ధైర్యముగా ఉండేది అని అర్థం. తాము కూడా తమయొక్క సమయంలో చలించకుండా ధైర్యముతో సభాకార్యక్రమములు జరుపుతారని, అటువంటి సదవకాశం భగవంతుడు కల్పించాలని ప్రార్థిస్తూ విరమిస్తున్నాను.

శ్రీమతి ఎం.ఎన్. విజయలక్ష్మి దేవి (తుని) :—అధ్యక్షా, సభాపతిగా ఎన్నిక అయిన యీ శుభ సందర్భంలో నా యొక్క శుభాకాంక్షలు అందజేయుచున్నాను. 1952 నుంచి యిప్పటివరకు ఎంతోమంది ఎమినెంటు పర్సనాలిటీస్ యీ సభయొక్క అధ్యక్షస్థానాన్ని అలంకరించారు. వోటర్సులో 50 పర్సంట్ స్త్రీలు ఉన్నప్పటికి తొమ్మండుగురు మాత్రమే. నవరత్నాలుగా ఎన్నికై వచ్చాము. వోటర్సులో స్త్రీలు 50 పర్సంట్ ఉన్నారని గుర్తుంచుకోవాలని మనవి చేస్తున్నాను. తమరు అధిష్ఠించిన యీ స్థానములో పూర్వపు ఔన్నత్యముతో స్పీకరుగా భాసిల్లాలని ఆకాంక్షిస్తున్నాను.

శ్రీ బి. జ్ఞానప్రకాశం (దర్శి) :— అధ్యక్షా, ఆరవ శాసనసభ అధ్యక్షుని, అన్ని పార్టీల శాసనసభ్యుల ఐక మత్యంతో ఏకగ్రీవంగా ఎన్నిక చేయుటకు మన ముఖ్యమంత్రిగారు అన్ని పార్టీలతో సంప్రదించడానికి సాహసించినందుకు, యీ ప్రయత్నాన్ని నిర్విఘ్నంగా నెరవేర్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇంతకుముందు తోటి శాసన సభ్యులు చెప్పినట్లు ఏకగ్రీవంగా అధ్యక్షుని ఎన్నిక చేసుకొన్నట్లుగానే మిగతా కార్యక్రమాలు యికముందు జరుపకొనబోయేటప్పుడు అన్నిపార్టీలతో అధ్యక్షులు సంప్రదించి నిర్ణయం తీసుకొన్నట్లయితే బాగా ఉంటుంది. ఇక్కడ ఏ విధమైన వాదోపవాదాలు లేకుండా ఏకగ్రీవ ఎన్నిక చేసిన సందర్భంలో కృతజ్ఞతలు తెలియజేస్తూ యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ డి. నరసయ్య (ఆసిఫాబాదు) :—అధ్యక్షా, ఈ రోజు మీరు ఈ ఆరవ విధానసభకు స్పీకరుగా ఎన్నిక అయినందుకు క్రొత్తగా ఎన్నికైన అన్ని పార్టీలకు సంబంధించిన శాసన సభ్యుల తరఫున నా యొక్క కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఇంతకుముందు జనతాపార్టీ నాయకులు శ్రీ లచ్చన్నగారు మరికొంతమంది మిత్రులు ఒక సముచితమైన సూచన చేసినారు. యీ శాసనసభకు యీ సారి ఎన్నికైన వారిలో చాలమంది క్రొత్తవారు. వారు మొదటిసారిగా అసెంబ్లీ హాలులో అడుగు పెట్టారు. వారి అడుగులు తప్పటడుగులు పడకుండా వారికి నడకను నడవడికను మీరు నేర్పుతారని విశ్వసిస్తూ మిమ్ములను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

శ్రీ పి. వెంకటేశ్వరరావు (మెట్‌పల్లి) :—అధ్యక్షా, ఈ ఆరవ శాసన సభకు అధ్యక్షులుగా మీరు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భములో నూతనముగా శాసనసభ సభ్యత్వము పొందిన మేము మీకు శుభాకాంక్షలు అందజేస్తున్నాము. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా ప్రతిపక్షనాయకులు అందరు ఈ ఎన్నికలో సహకరించి మిమ్ములను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినందుకు వారికి కూడ మేము ధన్యవాదాలు తెలుపుతున్నాము. మిత్రులు కొందరు యిక్కడ ప్రతిపక్షంగురించి అధికార పక్షం గురించి చెప్పినారు. ప్రజాస్వామ్యంలో అందరికి సమాన అవకాశాలు ఉంటాయనే విశ్వాసంతో గెలుపొంది వచ్చినాము. ప్రతిపక్షానికిగాని అధికార పక్షానికిగాని సమాన అవకాశాలు దొరుకుతాయని సంపూర్ణ విశ్వాసం వున్నది కావున ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలు సంపూర్ణంగా సహకరించవలసిందని వేరుగా కోరే అవసరం లేదని నేను భావిస్తున్నాను. ఈ నాడు ప్రతిపక్షాలు ఏ విధంగా సహకరించినారో అదేవిధంగా సభాకార్యకలాపాలు నిర్విఘ్నంగా కొనసాగేందుకు అన్ని సమయాలలో వారి సహకారం మా ముఖ్యమంత్రిగారికి ఉంటుందని విశ్వసిస్తున్నాను. ఇందులో మీ కృషి మీ సహకారం కూడ ఉండాలని నేను కోరుచున్నాను. నూతనంగా వచ్చిన సభ్యులకు సభాకార్యక్రమాల గురించి సభలో పాయింట్ ఆఫ్ ఆర్డర్స్, యితర క్వశ్చన్ అవర్‌లో ఏ విధంగా ప్రవర్తించాలో చాల మంది మిత్రులకు తెలియదు. కావున మీరు ముఖ్యమంత్రి ఇద్దరు కలిసి నూతనంగా ఎన్నికైన వారికి ఈ సభాకార్యక్రమాల గురించి శిక్షణ యిచ్చేందుకు అనుభవజ్ఞులైన వారు సహకరించి వారికి క్లాసెస్ మాదిరిగా నిర్వహించినట్లయితే యీ కార్యక్రమాలు సజావుగా సాగుతాయని మనవి చేస్తున్నాను. ఇందులో మీ సహకారం ఉండాలని కోరుతూ మరొకసారి మీకు ధన్యవాదాలు అర్పిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పడాల అమ్మిరెడ్డి (అనపర్తి) :—అధ్యక్షా, ఆరవ శాసనసభకు అన్ని పార్టీల వారు, యిండిపెండెంట్ అభ్యర్థులు అందరు ఏకగ్రీవంగా మిమ్ములను అధ్యక్షులుగా ఎన్నిక చేశారు. వారు యీ రోజున చూపెట్టిన ఆదరాభిమానాలు ఈ 5 సంవత్సరాలు ముగిసేటప్పటికి కూడ ఈ రకంగానే ఉండేటట్లు చూసుకుంటూ శాసనసభ చరిత్రలో మీ సభాపతి స్థానం సువర్ణాక్షరాలతో లిఖించేటట్లుగా చేయవలసి వున్నది. అటువంటి మనస్సు మీరు ప్రదర్శించాలని, ఈ సభా కార్యక్రమాలు జయప్రదంగా నిర్వహించేందుకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తూ మా అనపర్తి నియోజకవర్గం ప్రజల తరఫున అభినందనలు తెలియజేస్తున్నాను.

شری غلام صمدانی ( بودھن ) :— معزز اسپیکر صاحب - جیسا کہ اس سے قبل کی معزز ارکان نے آپکو مبارکباد پیش کی ہے میں بھی آپکے بحیثیت اسپیکر منتخبہ انتخاب پر مبارکباد پیش کرتا ہوں - آپکو یہ عہدہ جو متفقہ طور پر عطا کیا گیا ہے اسکی بڑی اہمیت ہے - ہم کو پوری پوری توقع ہے کہ آپ یہاں بحیثیت اسپیکر کے ایک ایسی مثال قائم کرینگے جسکی سابق میں کوئی نظیر نہ ہو - آپ نے مجھے جو وقت دیا ہے اسکا شکریہ -

శ్రీ కె. బి. చెన్న మల్లప్ప (రాయదుర్గం):—అధ్యక్షా, ఆరవ ఆంధ్రప్రదేశ్ శాసన సభకు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా మీరు ఎన్నిక ఐనందుకు నా తరఫున రాష్ట్రంలోని వెనుకబడిన జాతుల తరఫున క్షామ పీడిత ప్రాంతమైన రాయలసీమ ప్రజల తరఫున ధన్యవాదాలు అర్పిస్తున్నాను. ఇందుకు దోహదం చేసిన పార్టీ నాయకులకు ప్రతిపక్ష నాయకులకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను. ప్రజలు ఏ ఆశయ సిద్ధికై మమ్మల్ని ఎన్నుకుని పంపారో ఆ ఆశయాలను తీర్చిదిద్దడానికి మాకు తగిన అవకాశము, ప్రోత్సాహం కలిగించాలని తమరిని కోరుతూ విరమిస్తున్నాను. 12-10 p.m.

శ్రీ డి. సురేంద్రరావు (జగిత్యాల):—అధ్యక్షా, ఆరవ ఆంధ్రప్రదేశ్ శాసన సభకు అధ్యక్షులుగా ఏకగ్రీవముగా ఎన్నికైనందుకు హర్షిస్తున్నాను. ఈ సభలో నాలాంటి యువకులు చాలామంది ఎన్నికై వచ్చారు. మాబోటి వారందరికి ప్రజా జీవితంతో సన్నిహితమైన సంబంధం ఉన్నప్పటికి శాసన సభ సంప్రదాయాలు, రూల్సు, పద్ధతులు ఎక్కువగా తెలియవు. దీనికి క్రొత్తవారం. తమరు రూల్సు ప్రొసీజర్లు ఖచ్చితంగా అమలుచేయకుండా ప్రజా జీవితములో ఉన్న సంబంధము దృష్ట్యా అన్ని విధాలా సహకారము ఇచ్చి దేశాన్ని ముందుకు తీసుకు పోగలరని ఆశిస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞత తెలుపుతున్నాను.

శ్రీ ఎ. రాజారాం (బుగ్గారం):—అధ్యక్షా, బీడీ కార్మికునిగాను మిల్లు కార్మికునిగాను చేనేత పారిశ్రామికునిగాను ఉన్న నన్ను ఆరవ ఆంధ్రప్రదేశ్ శాసన సభకు ఇందిరాగాంధీ గారి చాయ క్రింద ప్రజలు ఎన్నుకొన్నారు. తెలంగాణాలోను మిగతా రాష్ట్రంలోను లక్షలాది చేనేత కార్మికులున్నారు. బీడీ పారిశ్రామికులు లక్షల మంది ఉన్నారు. వారి సమస్యల గురించి నేను ప్రభుత్వము ఎదుట సభ ఎదుట మాట్లాడవలసి వుంటుంది. తమరు యీ సమస్యల గురించి ఎక్కువ అవకాశం ఇస్తారని ఆశిస్తూ మీ ఎన్నిక సందర్భములో మిమ్మల్ని అభినందిస్తున్నాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి (కమలాపూర్):—అధ్యక్షా, మీరు ఏకగ్రీవముగా ఎన్నికైనందుకు మిమ్ములను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. రెండు మూడు సూచనలు చేసి కూర్చుంటాను. ఈ సభలో మంత్రివర్గం అనేది ప్రివిలేజి క్లాసుగా తయారైనది. ఒక సభ్యుడు ప్రశ్న వేస్తే 30–40 రోజులైనప్పటికి సమాధానం రావడం లేదు. పార్లమెంటులో మొత్తం దేశంనుంచి సమాధానం తెప్పించి పది రోజులలో ఇస్తారు. ఎంత ముఖ్యమైన సమస్య ఐనప్పటికి మన రాష్ట్రంనుంచి సమాధానము తెచ్చుకోడానికి మనకు 30–40 రోజులు పడుతున్నది. ఈ పద్ధతిని మార్చే ప్రయత్నము చేయాలి. ఈ సభ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే సభ అంటున్నాము. కాని ఇక్కడ అధికారంలో ఉన్న పార్టీ ప్రజలలో మెజార్టీ వారి ఆకాంక్షలను ప్రతిబింబించడము లేదని నా అభిప్రాయము. వారికి వచ్చిన వోట్లు 39 శాతము. దానితో వారు అధికారం చేస్తూ మిగతా వారిని, మెజార్టీగా ఉంటే మిగతా వారిని నిర్లక్ష్యము చేయడం పనికి రాదు. వారు మెజార్టీ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే వారు. వారికి తగిన సమయం ఇక్కడ కేటాయించాలి. దీనిని తమరు దృష్టిలో పెట్టుకోవాలి.

లేకపోతే మెజార్టీ ప్రజల ఆకాంక్షలు ఇక్కడ ప్రతిబింబించవు అని చెబుతున్నాను. ఎమెర్జెన్సీ కాలములో ఎన్నో బ్లాక్ లాస్ జరిగాయి. అధికారము దుర్వినియోగం చేయడానికి కానూన్ తయారు చేసుకున్నారు. వాటిని రద్దు చేసే మా ప్రయత్నములో మీరు సహకరించాలి. వాటిని రద్దు చేసిన నాడే దేశములో ప్రజాస్వామ్యానికి రక్షణ ఏర్పడుతుంది. ఎన్నికలు పెట్టినంతమాత్రము చేత ప్రజాస్వామ్యం కాదు. అవి రద్దు అయేవరకూ మా పార్టీ ప్రతిపక్షంలో కూర్చుని పోరాటము చేస్తూనే ఉంటుంది. ఈ రాష్ట్రంలో ప్రాంతీయ సమస్యలు చాలా ఉన్నాయని మీకు తెలుసు. రీజనల్ ఇంబాలెన్సెస్ ఉన్నాయి. ఇందులో తెలంగాణా దెబ్బ తింటూనే ఉందని కూడా మీకు తెలుసు. తెలంగాణా సమస్య వచ్చినప్పుడు మా ప్రాంతానికి తగిన సహాయం చేయడానికి సిద్ధముగా ఉండాలనే మనవిచేస్తూ మరొకసారి అభినందిస్తున్నాను.

శ్రీ డి. సీతారాములు (నరసన్నపేట):—అధ్యక్షా, ఆరవ ఆంధ్రప్రదేశ్ శాసన సభకు ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నుకోబడినందుకు మిమ్మల్ని హృదయ పూర్వకముగా అభినందిస్తూ మా జిల్లా ప్రజల తరపున శుభాకాంక్షలు తెలుపుతున్నాను. ఇందుకు తోడ్పడిన డా॥ చెన్నారెడ్డి గారిని ప్రతిపక్షనాయకులు సర్దారు గౌతు లచ్చన్న గారిని భాట్టం శ్రీరామమూర్తి గారిని అభినందిస్తూన్నాను. రెండు దశాబ్దాల నిష్కళంక రాజకీయచరిత్ర కలిగిన మీకు ఈ పదవి ఏకగ్రీవంగా లభ్యం కావడంలో ఆశ్చర్యంలేదు. అనేకమంది బలహీన వర్గాల నుంచి వచ్చిన సభ్యులు ఇక్కడ ఉన్నారు హరిజనులు గిరిజనుల నుంచి వచ్చిన వారున్నారు. వారి సమస్యలను ఇక్కడ తెలియచేయడానికి యువకులకు మీరు ప్రోత్సాహము ఇచ్చి తోడ్పడాలని కోరుతూ ఈ అవకాశము నాకు ఇచ్చినందుకు కృతజ్ఞత తెలియచేస్తున్నాను.

12-20 p.m.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి (తిరుపతి):—అధ్యక్షా, 6 వ శాసనసభకు సభాధ్యక్షులుగా తమరు ఏకగ్రీవముగా ఎన్నికయినందులకు నా హర్షాన్ని తెలుపుతున్నాను. మీతో గత 20 ఏ.లుగా నాకు పరిచయము వుంది. మీరు ఎంతో సౌమ్యులు. అనన్య శేముషీ ధురంధరులు. మిమ్ములను అప్పుడప్పుడు కోపములో వ్యవహరించే సమయాలలో కూడ చూశాను. సభ్యులవల్ల కొంత శాంత స్వభావమును వహించి వారిని సరియైన ధోరణిలో పెట్టవలసిన బాధ్యత మీమీదవుంది. మంత్రులు సరియైన సమాధానాలు యివ్వనపుడు వారిని మందలించి సరియైన సమాధానాలు వచ్చేటట్లు చూడవలసిన బాధ్యత మీ మీద వుంది. ముఖ్యమంత్రిగారు కొన్ని సత్సంప్రదాయాలను నెలకొల్పుతున్నారు. Well begun is half done. మొదట్లోనే ప్రతిపక్షాల వారి సహకారము తీసుకొనడము, ప్రతిపక్షనాయకునికి కాబినెట్ మంత్రి హోదా యివ్వడం జరిగింది. గ్రేట్ బ్రిటన్‌లో ప్రతిపక్షనాయకుడు ఆల్టర్‌నేటివ్ ప్రైమ్ మినిష్టర్. అదేవిధంగా యిక్కడ కూడ అటువంటి సంప్రదాయాన్ని నెలకొల్పారు. డెప్యూటీ స్పీకరు పదవి కూడా ప్రతిపక్షాల వారికి యిచ్చే పరిస్థితిని ఏర్పరుస్తున్నారు. అంటే ముఖ్యమంత్రిగారిని ఎంతో శ్లాఘించదగిన విషయము అని మనవిచేస్తున్నాను. వారు సత్సంప్రదాయాలను

పునాది రాయి వేశారు. యీ శుభ సమయములో తమను మరొకసారి అభినంధిస్తున్నాను. యీ అవకాశము యిచ్చినందుకు తమకు నా ధన్యావాదాలు చెబుతూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ పోతిన చిన్న (విజయవాడ, పడమర):—అధ్యక్షా, 6 వ శాసనసభకు సభాధ్యక్షులుగా తమరు ఏకగ్రీవముగా ఎన్నికయినందుకు మా సంతోషమును తెలియచేస్తూ, కార్మిక సంఘాల అధ్యక్షునిగా నా ఆశీస్సులు తెలియచేస్తున్నాను. మిమ్ములను గూర్చి ఇంతముందు పెద్దలు చెప్పివున్నారు. మట్టిలో వున్న రత్నముపైన వర్షము పడితే ఆరత్నము పైకి వచ్చినట్లే తమరు కూడా ప్రజాజీవితములో పైకి వచ్చిన సందర్భాన్ని సద్వినియోగము చేస్తారని ఆశిస్తున్నాను.

క్లయిద్యం మాత్మగత మాం పార్థా
నై తప : వి ఉపపద్యతే
క్షుద్ర హృదయ దౌర్బల్యం
........ పరం తప :

ఓ అర్జునా :— అధైర్యమును, భయమును పొందకుము. యిట్టి పిరికితనము నీకు తగదు. నీచమగు హృదయ దౌర్భాల్యమును విడనాడి లెమ్ము. కర్తవ్యమునకు వెడలుము అని చెప్పినట్లు ముఖ్యమంత్రిగారు, మీరు కృష్ణార్జునులు వంటివారు, ప్రజల సంక్షేమానికి సంబంధించిన బాధ్యత అంతా మీకు ప్రజలు అప్పగించి కృష్ణార్జునులు అన్యోన్యంతో ధర్మాన్ని కాపాడడానికి ఎట్లా పాటుపడినారో అదే విధంగా మీరు కూడా కార్మికులు: రైతులు, కూలీలు, యితర ప్రజానీకము సంక్షేమానికి పాటుపడతారని ఆశిస్తున్నాను. కార్మికుల సంక్షేమానికి శాసనాలు చేయడమే తప్ప అవి అధికారులవల్ల అమలుకావడం లేదు. దానివల్ల కార్మికులు ఎన్నో యిబ్బందులకు గురి అవుతున్నారు. యూనియన్స్ సమ్మెలు చేసినప్పుడు శాసనాలను అమలు చేసే పరిస్థితి రాకుండా సకాలములో వాటిని అమలు చేసే ప్రయత్నము చేయాలి. కార్మికుడు రాకపోతే కేసును కొట్టివేస్తారు. పారిశ్రామిక వేత్తలు ఎన్నిసార్లు ఫోన్‌లో వాయిదా కావాలని కోరినప్పటికి వాయిదాలు యిస్తున్నారు. కార్మికులను అనేక యిబ్బందులకు గురిచేస్తున్నారు. కార్మికుల సంక్షేమానికి వున్న శాసనాలను వెంటనే అమలుపరచాలి. కార్మికులను వేదనలో పెడుతూ పరిశ్రమలు స్థంభించే పరిస్థితికి ఎవరు తీసుకువెడుతున్నారో ఆలోచించి వాటిని సరిచేయవలసిన బాధ్యత ముఖ్యమంత్రిగారిపైన వుంది. మన మాతృభాషనే అభివృద్ధి చేసుకోవాలని వెంగళరావుగారి ప్రభుత్వములో కొన్ని కోట్లు రూపాయలు ఖర్చుపెట్టి మహాసభలు జరిపించారు. కొంతమంది ఇంగ్లీషులో మాట్లాడము అంటే తమ మాతృ భాషను మరచి పోయారో ఏమో అనిపిస్తుంది. తెలుగులో మాట్లాడితే తెలియని విషయాలు మాలాంటివారికి కూడ అర్థము చేసుకోడానికి అవకాశము వుంటుంది. అందువల్ల సభ్యులందరు తెలుగులోనే మాట్లాడాలని కోరుచున్నాను. అధికారపార్టీ సభ్యులకే ఎక్కువ అవకాశము యిస్తారేమో వారికి కూడా యివ్వాలని ప్రతిపక్షనాయకులు చెప్పినట్లుగా వున్నారు. ఇంటిలో వున్నవారము

కదా అని మాకు తక్కువ చేసి, వారు ఎక్కువ అల్లరి చేస్తారని వారికి ఎక్కువ అవకాశాలు యివ్వకుండా అందరికి సమానముగా అవకాశము యివ్వాలని కోరుతున్నాను. సభా పక్కల పుస్తకాన్ని తెలుగులో ప్రింట్ చేసి యిస్తే మేము చదువుకొని అచరిస్తాము. మాకు క్లాసులు పెట్టి చెప్పడం కన్న తెలుగులో ప్రింటు చేసి యిస్తే వాటిని చదువుకొని నేర్చుకుంటాము. మీరు ఆయురారోగ్య సిరిసంపదలు కలిగియుండాలని భగవంతుని ప్రార్థిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. పీరప్ప:—అధ్యక్షా, సభానాయకులు మిమ్ములను గురించి తెలవిచ్చిన విషయాలతో ఏకీభవిస్తూ, సభ్యులందరు మిమ్ములను గూర్చి చెప్పిన అభిప్రాయాలతో ఏకీభవిస్తూ, మీరు సభాధ్యక్షులుగా ఏకగ్రీవముగా ఎన్నికయినందుకు హర్షిస్తున్నాను. మీరు ఉన్నత పదవిని అలంకరించినవారు. ప్రతిపక్ష సభ్యులు కూడా తమరు ఏకగ్రీవముగా ఎన్నిక కావడానికి సహకరించినందుకు వారికి కూడా నా ధన్యవాదాలు తెల్పుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. రామచంద్రరాజు (ఉండి):—అధ్యక్షా, మీరు ఏకగ్రీవముగా సభాధ్యక్షులుగా ఎన్నికయినందుకు నా హృదయపూర్వక అభినందనలు నాకు మీతో గత 31 సం లుగా పరిచయము వుంది. తమరు అధ్యక్షులుగా ఎన్నిక అయినందుకు మరొకసారి అభినందిస్తున్నాను. మనది పార్టీ ప్రజాస్వామ్యము. పార్టీ ప్రజాస్వామ్యములో అధికార పార్టీకి ఎక్కువ బాధ్యతలు వుంటాయి. ఎన్నికల సమయములో మా పార్టీ తరపున ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను శాసన రూపములో పెట్టాలని మా పార్టీ నాయకులు ఎంతో ఉత్సాహముతో వున్నారు.

మనము చేసిన వాగ్దానాల ప్రకారము శాసనాలను త్వరత్వరగా పూర్తి చేసి ప్రతిపక్షాలను ఒప్పించి వాటిని సత్వరంగా అమలు చేయటానికి ప్రయత్నించాలని మనవిచేస్తూ, మరొకసారి నా అభినందనలు అందిస్తూ సెలవు తీసుకుంటున్నాను

Sri P.S.A. Gajapathi Raju (Vijayanagaram):— Respected Speaker Sir,-let me congratulate you on your unanimous election. Lots of members of this Hon'ble House have expressed their good sentiments about you. I am new to this House. I hope you will live up to our expectations. You know that the ruling party in the Andhra Pradesh Legislature has received 39% of the popular vote. The rest of the popular vote has been divided by the Opposition. So if we have to express the true aspirations of the popular vote, I would request you to allot 39% of the time to the members on that side and the rest to the Opposition. Kindly accept this as my suggestion. Thank you for giving me this opportunity.

శ్రీ నీలం చార్లెస్ (దెందులూరు) :— అధ్యక్షా, తమరు సభాధ్యక్షులుగా అతిరథులు, మహారథులు, రాజకీయ దురంధరులు వున్న ఈసభకు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం సామాన్యమైన విషయం కాదు. మీ స్వయంసేవానురక్తి, పరిపాలనా దక్షత తమరు ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి ఉపకరించాయని భావిస్తున్నాను. మా నాయకులు చెన్నారెడ్డిగారికి ఆరవ సంఖ్య అంటే చాలా మక్కువ. మీరు ఆరవ శాసనసభకు అధ్యక్షులు కావడం, వారు ఆరవ సభకు ముఖ్యమంత్రి కావడం చాలా ముదావహమైన విషయం. ఇది రలో ఉమ్మడి మదరాసు రాష్ట్రంలో పార్లమెంటరీ సెక్రటరీలు వుండేవారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ఇప్పటివరకూ అటువంటి సెక్రటరీలు ఇక్కడ లేరు. చెన్నారెడ్డి గారు ఈనాడు పార్లమెంటరీ సెక్రటరీలను ఏర్పాటు చేశారు. వారికి మీ సహాయ సహకారాలు అందచేయాలని కోరుతూ మైనారిటి వర్గాల, హరిజన, క్రైస్తవ, బలహీన వర్గాల తరపున తమకు ధన్యవాదాలు తెలుపుతు సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పిల్లి అప్పారావు (రామచంద్రపురం) :— అధ్యక్షా, తమరు ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు తమను అభినందిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ అనే నౌకకు డ్రైవర్ వంటివారు చెన్నారెడ్డిగారు అయితే ఆ నౌకకు చుక్కాని వంటి వారు మీరు. విద్యావంతులు అయితేనె ఎసంబ్లి రావాలనే అభిప్రాయం భాగ్యవంతులు అయితే ఎన్నికలలో గెలుస్తారనే అభిప్రాయం కేసులు గెలవాలంటే న్యాయవాదులు చెప్పిందే వినాలనే అభిప్రాయం ఇంకా ప్రజలలో వుంది. తమ హయాములో ఈ పరిస్థితి మెరుగు పడాలని కోరుతున్నాను. పేదవారికి ఇండ్లు కట్టకపోయినా, తిండి పెట్టపోయినా పని కల్పించపోయినా కనీసం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి కూలీకి అయిదు సెంట్లు భూమి వుంది అని చెప్పుకొనే పరిస్థితి కల్పించాలని కోరుతున్నాను మిత్రులు వెనుక, శత్రువులు ముందు వున్న పరిస్థితిలో నేను ఇండిపెండెంటుగా ఎన్నిక కాబడ్డాను. మా లాంటి వారి పట్ల కూడా తమరు సమాన భావం చూపించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. వెంకటనారాయణరెడ్డి (మదనపల్లె) :— అధ్యక్షా, తమరు ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నిక అయినందుకు మదనపల్లె నియోజకవర్గ ప్రజల తరపున నా అభినందనలు అందచేస్తున్నాను. తమరు స్పీకరుగా వున్న సమయములో నిష్పక్షపాతవైఖరిలో వ్యవహరించి, అందరకూ సమాన అవకాశాలు ఇచ్చి అందరును సుశిక్షితులను చేయాలని కోరుతున్నాను. కనీసం పంచాయితి మెంబర్స్‌గా కూడా వుండకుండా, ఏమి అనుభవం లేనివారు, యూనివర్సిటి స్టూడెంట్సుగా వున్నవారు గెలుపొంది వచ్చినవారు చాలా మంది వున్నారు. వారు గంపెడాశతో వచ్చారు. వారి ఆశలు వమ్ము చేయకుండా తమరు వారికి అవకాశం యిచ్చి ప్రతి కార్యక్రమ లోను విథౌట్ ఫియర్ నడచుకునేటట్లుగా వారికి తమరు శిక్షణ ఇవ్వాలని కోరుతూ వెంకటేశ్వరస్వామి తమకు ఆయురారోగ్య ఐశ్వర్యములు ఇచ్చి సభాకార్యక్రమాలను సక్రమంగా నడిపే శక్తి యుక్తులు తమకు ప్రసాదించాలని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ వడ్డె రంగారావు (బందరు).— అధ్యక్షా, తమరు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం అందులో ప్రతిపక్షాల బాధ్యత ఎంత వున్నదో తమరు అర్థం చేసుకొని వుంటారు. చాలాకాలం నుండి ఆంధ్రప్రదేశ్ శాసనసభా కార్యక్రమాలను తెలుగులో జరిపించటానికి ఇంతకుముందు పెద్దలు ప్రయత్నించారు. అయినప్పటికి ఈ రోజు రూల్సు రెగ్యులేషన్సు పుస్తకాన్ని ఇంగ్లీషులో ప్రింటుచేసి యిచ్చారు. ఇంగ్లీషు రాని చాలమందికి అందులో ఏమి వున్నదో అర్థంకాని పరిస్థితి వుంది. రాబోయే ఎసంబ్లీ సమావేశంలోపున అయినా శాసనసభా కార్యక్రమాలన్నీ తెలుగులో జరిపించేట్లుగా అన్ని పుస్తకాలు తెలుగులో అచ్చువేయించి అందచేయాలని, ఎజెండా కూడా తెలుగులో ఇవ్వాలని కోరుతున్నాను. నేటి సభ్యులలో చాలమంది తెలుగురాని వారు కారని మనవి చేస్తున్నాము.

12-40 p.m. శ్రీ యం. జగన్నాథం (వర్ధన్నపేట) :— అధ్యక్షా, కొత్తగా యీ శాసనసభకు మేము 200 ల పైగా ఎన్నిక కాబడ్డాము. అయితే మీ గుణగణాల గురించి మాకు తెలియకపోయినా సభా నాయకులు ప్రతిపక్ష నాయకులు వివరించారు. వాటిని మేము సాధ్యమైనంతవరకు నమ్మాలని అనుకుంటున్నాము. ఆరవ శాసనసభ ఒక కొత్తదనం మీ హయాములో జరుగాలని ఒకటి రెండు సూచనలు చేస్తున్నారు. ఇంతకాలము తెలుగు దేశములో యిక్కడ జరిగే చట్టాలు, యిక్కడ వుపయోగించే పదజాల పత్రికలలో చూస్తే తెలుస్తుంది. స్పీకరు అని అసెంబ్లి లని ప్రెస్ గాలరి అని ప్రేక్షకుల గాలరీ ఎక్కువ పదాలు వాడుకలో వున్నాయి. వాటి అన్నింటికి తమ హయాములో చక్కటి తెలుగుదనం వుట్టిపడేలా చక్కటి పేర్లు పెట్టాలని కోరుతున్నాను. చాలా మంది న్యాయవాదులు రిటైరు అయిన ప్రభుత్వ వుద్యోగులు శాసన సభాస్థానాలను అలంకరించారు. అందరుకూడా తెలుగుభాషను తెలుగు పదజాలాన్ని వుపయోగించాలనియీ సందర్భములో కోరుతూ ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు మరొకసారి మీకు హృదయ పూర్వక అభినందనలు తెలుపుతున్నాను.

శ్రీ చల్లా నారపరెడ్డి (మాచర్ల) :—అధ్యక్షా మీరు ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నాను. కొత్తగా చాలామందిమి వచ్చాము. మంత్రివర్గములో వున్నవారు కూడా శాసన సభ్యులు అడిగినదానికి సరైన రీతిలో సమాధానము చెప్పిసమస్యలను తీర్చడానికి ప్రయత్నం చేయాలి. లేకపోతే మా నియోజకవర్గాలు దెబ్బతింటాయి. రాష్ట్రము కూడా అభివృద్ధి చెందదు. మంత్రివర్గము సక్రమంగా సమస్యలను పరిష్కారం చేసేటట్లు చేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. వెంకటసుబ్బయ్య (సుళ్లూరు పేట):—అధ్యక్షా, మీరు యీనాడు ఏకగ్రీవంగా అన్ని పక్షాల ఆమోదముతో ఉన్నత స్థానాన్ని అలంకరించినందుకు హృదయపూర్వక అభినందనలు. అనేక మంది మిత్రులు అనేక సూచనలు చేశారు. ఈనాడు శాసనసభలోకి అనేక మంది బలహీనవర్గాలవారి తరపున వచ్చారు. వారందరు ఎన్నో ఆశయాలతో వచ్చారు వాటి అన్నింటిని ప్రతిబింబించే విధంగా వారికి శిక్షణ వుండాలి. లోటుపాట్లు వుంటే సరిదిద్దాలి వారందరిని ఒక పద్ధతిని

నడిపి కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా ఎక్కువ కాలాన్ని వినియోగించే విధంగా చేయాలని కోరుతున్నాను. మీరు ప్రకాశం జిల్లాలకు చెందిన పూర్వం నెల్లూరు జిల్లాకు చెందినవారు. ఆ స్థానాన్ని రేబాల దశరథరామిరెడ్డిగారు అలంకరించి దానికి గౌరవాన్ని చేకూర్చారు. మీరు ఎవరికి తీసిపోని విధముగా వున్నత సాంప్రదాయాలను నెలకొల్పుతారనే నమ్మకం వుంది. నెల్లూరు ప్రజల తరపున మీకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టరు స్పీకరు:—ఇప్పుడు చాలా కాలాతీతం అయింది. అందువల్ల మిగతా సభ్యుల పేర్లు పిలవడానికి అవకాశం లేకుండా పోయింది. వారందరికి కూడ భవిష్యత్తులో ఎక్కువ అవకాశాలు దొరుకుతాయి. అప్పుడు తమ అభిప్రాయాలను వెలిబుచ్చడానికి అవకాశం వుంటుంది. ఇంతవరకు దాదాపు 45 మంది మాట్లాడారు. చాలా గొప్ప సంగతి.

గౌరవనీయులైన సభా నాయకులు చెన్నారెడ్డిగారు, గౌరవనీయ ప్రతిపక్ష నాయకులు లచ్చన్నగారు, గౌరవనీయులు పి సుందరయ్యగారు, గౌరవనీయ భాట్టం శ్రీరామమూర్తిగారు, సి. హెచ్. రాజేశ్వరరావుగారు, మిత్రులారా, ఇంతవరకు నా ఎన్నిక గురించి అనేక మంది చెప్పారు. ప్రప్రథమంగా, మీరందరు, అందులో నాయకులందరు కలసి ఏకగ్రీవంగా నన్ను ఎన్నిక చేసినందుకు హృదయపూర్వక అభినందనాలు తెలుపుతున్నాను. ఈ ఎన్నిక అయిన తరువాత అనేక విషయాలు మీరు అందరు చెప్పి వున్నారు. స్పీకరు అంటే అసలు సాధారణంగా మాట్లాడరు అనే ఒక సాంప్రదాయం వుంది. మాట్లాడనివారికి స్పీకరు అని ఎందుకు పేరు పెట్టారు, అంటే దానికి చరిత్ర వుంది. ఆ చరిత్రలోకి పోవలసిన అవసరం లేదు. పరిస్థితులు మారాయి. అందువల్ల యిప్పుడు స్పీకరు ఒక్కొక్కసారి ఎక్కువగా మాట్లాడవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఏది ఏమైనప్పటికి నాకు ముందు యీ స్థానాన్ని గొప్పవారు అలంకరించి వున్నారు. అయ్యదేవర కాళేశ్వర రావుగారు, దశరథరామిరెడ్డిగారు, పి. రంగారెడ్డిగారు, బి. వి. సుబ్బారెడ్డిగారు వగైరా గొప్ప ప్రజ్ఞావంతులు పెద్ద పెద్ద న్యాయవాదులు మంచి అనుభవం సంపాదించినవారు యీ స్థానాన్ని అలంకరించి దీనికి వన్నె తెచ్చారు. వారు అనేక సాంప్రదాయాలను నెలకొల్పి వున్నారు. ఆ సత్సాంప్రదాయాలను మనము పోషించాలి. అది గురుతరమైనటువంటి బాధ్యత. అంతకంటే నూతన సాంప్రదాయాలను నెలకొల్పాలని ప్రతిపక్ష నాయకులు కోరారు. యీ రూల్సును మార్చాలి. యివి అన్ని కూడా అభ్యుదయానికి చాలా ఆటంకముగా పరిణమిస్తున్నాయి, యిక్కడ సరైనటువంటి చర్చలకు అవకాశం లేకుండా వుంటున్నది రూల్సును మారిస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని ఎక్కువమంది ప్రతిపక్షములో నుండి చెప్పారు. దానికి సందర్భము చూచుకొని, ఏ రూల్సు చర్చలకు అవరోధం కల్గిస్తున్నాయో వాటిని చర్చించుకొని అవసరమైతే మార్చడానికి సభానాయకులు వెనుకంజ వేయరు. ప్రజాస్వామ్యములో చర్చల ద్వారానే మంచి సాంప్రదాయాలను నెలకొల్పడానికి అవకాశం వుంది. చర్చలు లేకపోతే నియంతృత్వం అవుతుంది. చర్చల ద్వారా విషయాలను చర్చించుకొని నిర్ణయానికి రావలసి వుంటుంది. అత్యధిక సంఖ్యాకుల నిర్ణయాన్ని పాటించి, ఆమోదించినవాటే

ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది అనే విషయం అందరికి తెలుసు. అందువల్ల చర్చలకు ఎక్కువ అవకాశం యివ్వాలి. అయితే టైము సరిపోదని సుందరయ్యగారుచెప్పారు. సమావేశాలు దాదాపు 90 రోజులే వుంటాయి. కూలంకషంగా విషయాలను చర్చించడానికి వీలుండదని చెప్పారు. సభా నాయకులతో చర్చించి అవసరమైతే కాలవ్యవధిని పొడిగించడానికి ప్రయత్నం చేద్దాము దానివల్ల తప్పు లేదు. ఇది అనాదిగావస్తున్నటువంటిబాధ, పూర్వంకూడ ప్రతిపక్ష నాయకులు టైము చాలడం లేదు, సెషనుఎక్కువరోజులుపెట్టాలని చెబుతూవచ్చారు. పార్లమెంటుఆరు మాసాలు జరుగుతుంది. మనకు మూడు మాసాలలోనే జరుగుతుందనే బాధ వుంది, సభా నాయకులు, అందరు కలసి కూర్చుని ఎక్కువ కాలం విషయాలు చర్చించడానికి అవకాశం వుండేటట్లు కాలము పొడిగించడానికి ప్రయత్నము చేద్దాము. పోతే
2-50 p. m. క్వశ్చన్సుకు సరైనటువంటి జవాబులు రావని చెబుతూ వచ్చారు. క్వశ్చన్సు వేసినప్పుడు అన్ని క్వశ్చన్సుకు ఆన్సర్సు రావాలని కోరుతారు. లేకపోతే ఒక క్వశ్చనుతోనే సరిపోతుంది. రిలవెన్సి అనేది చూడకుంటే ఒక ప్రశ్నతో కాలం అయిపోయింది. అవి మన ప్రతిపక్ష సభ్యులు కాని ట్రెజరీ బెంచీలతో ఉన్న సభ్యులు కాని—ఎవరైనా—రెలెవెన్సీ చూసుకొని ఆన్సర్సును రాబట్టుకొనడానికి ప్రయత్నము చేయాలి. ప్రపంచములో ఉండే ప్రశ్నలన్నీ సప్లమెంటరీ ప్రశ్నల క్రింద వేస్తే ఒక ప్రశ్నతోనే టైము అయిపోతుంది. కాబట్టి ప్రతి సభ్యుడూ రెలివెన్సి పాటించి ఉప ప్రశ్నలు వేస్తే అన్ని ప్రశ్నలు పూర్తి చేయడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి గౌరవ సభ్యులందరూ అలాగే చేయాలని మనవి చేస్తున్నాను. స్పీకరుగా ఏ పార్టీకి సంబంధించకుండా ఉండాలని కొందరు గౌరవ సభ్యులు తమ అభిప్రాయమును వెలిబుచ్చారు. స్పీకరు పదవి రాగానే కొంత మంది పెద్దలు పార్టీకిఅతీతులైనారు. కొందరు పార్టీలోనేఉండి చేశారు. ప్రిసైడింగు ఆఫీసర్స్ కానఫరెన్స్‌లో కూడా ఇది చర్చకు వచ్చింది. కాని ఇదమిద్ధమైన నిర్ణయానికి రాలేకపోయారు. శ్రీ బి. వి. సుబ్బారెడ్డిగారు పార్టీకి అతీతులుగా ఉండాలని చెప్పారు. శ్రీ పిడతల రంగారెడ్డిగారు పార్టీలో ఉంటూ ఏ రాజకియ పార్టీకి సంబంధం లేకుండా ఉంటానని చెప్పారు. శ్రీ రంగారెడ్డిగారి పద్ధతి ప్రకారం పార్టీనుంచి విరమించుకోకుండా రాజకీయ పార్టీలకు సంబంధం లేకుండా స్వతంత్రంగా వ్యవహరిస్తానని గౌరవ సభ్యులకు హామీనిస్తున్నాను. భగవంతుడు నాకు ఇచ్చిన శక్తి కొలదీ ఇండిపెండెంటుగా డెసిషన్సు తీసుకుంటానని మనవి చేస్తున్నాను. ఎప్పుడైనా క్లిష్టపరిస్థితులలో డెసిషన్సు తీసుకొనడంలో 2,3 రోజులు ఆలస్యమైనా గౌరవసభ్యులు వేరే విధంగా అపోహపడవద్దని మనవి చేస్తున్నాను. అది గౌరవసభ్యులు గమనించాలని కోరుతున్నాను. నేను పార్టీలో ఉన్నంతమాత్రాన శాసనసభానిర్వహణకు భంగం ఏర్పడుతుందని ఎవరూ అనుకోనక్కరలేదు. నేను 20 సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉన్నటువంటి వాడిని. ఎప్పుడూ ఆఫీసులో లేను. గౌరవ సభ్యులకు కావలసిన సౌకర్యాలు నాకు తెలియనివి కావు. అందుచేత ప్రతిపక్షాలను చిన్నచూపు చూస్తానని కాని ప్రభుత్వ పక్షంలో సంఖ్యాబలం ఎక్కువ ఉందని వారిని ఎక్కువ చూస్తానని కాని అనుకోనవసరం లేదని మనవి చేస్తున్నాను. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం,

ప్రభుత్వ పక్షం అనేవి రెండూ బండికి చక్రాలవంటివి. అందులో ఏ చక్రము లేకపోయినా బండి నడవదు. కాబట్టి ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి ఎంతో విలువ ఉంటుంది. నేను ప్రతీ విషయములోను ఇంపార్షియల్‌గా ఉంటాను. నా డెసిషన్స్ బయాస్డ్‌గా ఉంటాయని అనుకోనక్కరలేదు. జుడిషియస్‌గా ఉంటానని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు అనేకమంది నాగురించి ప్రశంసా విషయాలు చెప్పారు. నేను వాటన్నింటికి తగుదునని అనుకోవడంలేదు. శ్రీ బి.వి. సుబ్బారెడ్డిగారు కొన్ని విషయాలు చెబుతూ ఉండేవారు. ఈ సభను చాలా టాక్టుతో హ్యూమరుతో, కాలిబర్‌తో నడిపేవారు ఉండాలని చెప్పారు. నాలాంటి వారు కొంత వెనుకముందు ఆలోచించవలసిన అవసరం ఉంటుంది. దీనికి ఎవరూ అపోహ పడనక్కరలేదు. నేను ఇండిపెండెంటుగా డెసిషన్స్ తీసుకుంటాను. కాని బయాస్ట్ డెసిషన్ తీసుకోను. ఇది అనుభవం మీద రావలసిన విషయం. పుట్టుకతో వచ్చే వ్యవహారం కాదు. శ్రీ రంగా రెడ్డిగారికి ఇప్పటికి దాదాపు 30 సంవత్సరాల అనుభవం పదవులలో ఉంది. కాబట్టి వారు హుందాతనంగా, మర్యాదగా ప్రవర్తించారు. నేను ఈ సభ యొక్క మర్యాదను, హుందాతనాన్ని. గౌరవాన్ని కాపాడడానికి, గౌరవ సభ్యుల యొక్క హక్కులను పెంపొందించడానికి నా సర్వశక్తులా ప్రయత్నము చేస్తానని మనవిచేస్తున్నాను. దానికి మీ అందరియొక్క సహాయసహకారాలు కావాలని కోరుతున్నాను. సహకారం అనేదానిని గురించి విఠల్ భాయ్ పటేల్ చెప్పి ఉన్నాడు. సహకారం అనేది రెండువైపులా ఉండాలని, అది మ్యూచువల్‌గా ఉండాలని చెప్పాడు. అలాగ జరిగినప్పుడే సహకారానికి విలువ ఉంటుంది. ఆ విధంగా మీ అందరి సహకారంతోనూ ఆంధ్రప్రదేశ్ శాసనసభ గౌరవాన్ని, హుందాతనాన్ని పెంపొందించగలనని మనవిచేస్తున్నాను. భారతదేశంలోని అన్ని శాసనసభలలో కెల్లా ఆంధ్రప్రదేశ్ శాసనసభ చాలా మిన్న అయినది. హుందాగా ప్రవర్తిస్తున్నది అనే ఖ్యాతి వచ్చేట్లు ప్రయత్నించగలనని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Please note that the Governor will address the Assembly and the Council assembled together at 4-00 P.M. in the Assembly.

The House is now adjourned to meet again at 8-30 A.M. tomorrow.

(Tho House then adjourned till half-past eight O' Clock on the Seventeenth day of March, 1978.)